


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 145 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 30 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :145 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE FRI 30 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## ముగిసిన అజిత్ పవార్ అంత్యక్రియలు..

# హాజరైన అమిత్ షా, నితిన్ గడ్కరీ

- విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన అజిత్ పవార్
- బారామతిలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- పెద్ద ఎత్తున హాజరైన ఎన్సీపీ కార్యకర్తలు
- అజిత్ పవార్ అంత్యక్రియల్లో నారా లోకేశ్..

విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి చెందిన సంగతి తెలిసిందే. బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ఆయన అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే తదితరులు హాజరయ్యారు. అంత్యక్రియలకు పెద్ద ఎత్తున ఎన్సీపీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

- మిగతా 2లో...





# మేమంతా ఒకే మాటపై ఉన్నాం

- ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అనంతరం కీలక ప్రకటన చేసిన శశి థరూర్
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీతో శశి థరూర్ భేటీ
- పార్టీ నాయకత్వంతో అసంతృప్తిగా ఉన్నారన్న ఊహాగానాలకు తెర
- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని స్పష్టీకరణ
- చర్చలు స్నేహపూర్వకంగా, ఫలప్రదంగా జరిగాయని థరూర్ ట్వీట్

- మిగతా 2లో...

## ఏపీలో హోంగార్డు ఆస్తులు

# రూ.20 కోట్లు...

## ఏసీబీ సోదాల్లో బట్టబయలు!



- విజయనగరం హోంగార్డు శ్రీనివాసరావుపై ఏసీబీ మెరుపుదాడులు
- సుమారు రూ. 20 కోట్ల విలువైన అక్రమాస్తులు గుర్తింపు
- గతంలో ఏసీబీలోనే 15 ఏళ్లు పనిచేసినట్లు వెల్లడి
- అవినీతి అధికారులకు సమాచారం లీక్ చేసి డబ్బు సంపాదించినట్లు ఆరోపణలు

విజయనగరం జిల్లాలో ఓ హోంగార్డు అక్రమాస్తుల వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న నెట్టి శ్రీనివాసరావు అనే హోంగార్డు ఇళ్లు, ఇతర

- మిగతా 2లో...



## ఏపీలో 2 లేన్ల జాతీయ రహదారులను

# 4 లేన్లుగా మార్చండి

- ఏపీలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రోడ్ నెట్‌వర్క్ విస్తరణ, రోడ్ డెన్సిటీ పెంపుపై కీలక చర్చ
- ప్రాజెక్టుల అమలులో ఏపీ బెంచ్‌మార్క్‌గా ఉండాలని దిశానిర్దేశం
- 2-లేన్ల రహదారులను 4-లేన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా విస్తరించేందుకు తక్షణమే ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, రోడ్ డెన్సిటీ పెంపుదల వంటి కీలక అంశాలపై చర్చించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతిని, కొత్తగా చేపట్టాల్సిన రహదారుల నిర్మాణం గురించి అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక బెంచ్‌మార్క్‌గా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పనుల్లో నాణ్యత, వేగం పాటించాలని స్పష్టం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ ( కు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# పాకిస్థాన్‌కు వెళ్లొద్దు...

## తమ పౌరులకు అమెరికా అలర్ట్!

- పాకిస్థాన్‌కు వెళ్లాలనుకునే ప్రయాణికులకు అమెరికా ప్రభుత్వం హెచ్చరిక
- ఉగ్రవాదం, కిడ్నాపులు, నేరాల ముప్పు ఎక్కువగా ఉందంటూ లెవెల్ 3 అడ్వైజరీ
- బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులకు వెళ్లొద్దని లెవెల్ 4 హెచ్చరిక జారీ

- మిగతా 2లో...

## జగన్‌కు అధికారం

# సూట్ కాలేదు



- 2027లో జగన్ పాదయాత్ర చేస్తుండడంపై షర్మిల స్పందన
- ఈ యాత్ర ప్రజల కోసం కాదు అధికారం కోసమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్
- జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని హితవు
- అప్పటివరకు దేవుడు కరుణించడని వ్యాఖ్యలు

- మిగతా 2లో...

# జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి 11మంది సభ్యులతో రావాలి



- తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- ఈ అంశంపై చర్చకు అసెంబ్లీకి రావాలని జగన్‌కు సవాల్
- నిబంధనలు సడలించి పాలు లేని నెయ్యిని కొనుగోలు చేశారని ఆరోపణ
- నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు, రసాయనాలు ఉన్నాయని వెల్లడి

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి విషయంలో గత వైసీపీ ప్రభుత్వం భారీ అక్రమాలకు పాల్పడిందని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

- మిగతా 2లో...



## దేశంలోని అత్యంత ప్రమాదకరస్థితిలోని

# మూడు డ్యామ్‌లలో మేడిగడ్డ

- డ్యామ్‌ల భద్రతపై పార్లమెంటులో టీడీపీ ఎంపీల ప్రశ్న
- అత్యంత ప్రమాదకరస్థితిలో మేడిగడ్డ, లోయర్ ఖజురి, బొకారో డ్యామ్‌లు
- వెల్లడించిన కేంద్ర జల్‌శక్తి శాఖ

- మిగతా 2లో...

# మగవారి అందాల గురించి మాట్లాడే జగన్ మాపై విమర్శలు చేయడమా?



- ఆడవేషంలో ఉన్న మగ కళాకారుడితో డాన్స్ చేస్తే జైల్లో పెడతారా అని జగన్‌పై మంత్రి సుభాష్ ఫైర్
- చీకటి గది నుంచి బయటకొచ్చి వాస్తవాలు తెలుసుకోవాలని జగన్‌కు హితవు
- బడుగు వర్గాల నేతలను వాడు, వీడు అనడంపై తీవ్ర అభ్యంతరం
- వచ్చే ఏడాది సంక్రాంతి సంబరాలు మరింత ఘనంగా చేసి చూపిస్తామని సవాల్
- విజయసాయి రెడ్డి సలహా పాటిస్తే జగన్‌కే మంచిదని సూచన

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# సైన్య ఆధునీకరణలో కృష్ణారావుది చెరగని ముద్ర

జనరల్ కృష్ణారావు భారత ప్రసిద్ధ సైనిక అధికారులలో ఒకరు. ఆయ న దూరదృష్టి గలవారు. 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో పాల్గొని అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆయన చేసిన సేవలు అసమానాలు. 1980 దశక ప్రారం భంలో భారత సైన్యాన్ని ఆధునీక రించడం ప్రారంభించారు. ఒక తరం సైనికులను ప్రేరేపించారు. జనరల్ కె.వి. కృష్ణారావుగా ఖ్యాతి నందిన కొటికల పూడి వెంకట కృష్ణా రావు, జూలై 16 1923న విజయ వాడలో కె.ఎస్. నారాయణ రావు, లక్ష్మీరావు దంపతులకు జన్మిం చారు. ఆయన ఆగష్టు 9, 1942 న ఇండియన్ ఆర్మీలో చేరారు. 1947 లో విభజన వరకు, యువ అధికారి గా ఉన్నపుడే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్, బెలూచిస్తాన్ లలో ఆయన పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో విధులు నిర్వర్తిం చారు. భారత సైనిక దళాల మాజీ ఛీఫ్ ఆయ్యాక, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణీపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసా రు. ఆయన జమ్మూ కాశ్మీరు గవర్న రుగా మొదటిసారి 1989 జూలై 11 నుండి 1990 జనవరి 19, రెండవ సారి 1993 మార్చి 13 నుండి 1998 మే 2 వరకు పనిచేసి చెరగని ముద్ర వేశారు. 1947 లో విభజన వరకు విస్తృతమైన పంజాబ్ అవాంతరాల సమయంలో, తూర్పు మరియు పశ్చిమ పంజాబ్ లలో పనిచేశారు. 1947 - 48లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపక శిక్షకు లలో కృష్ణారావు ఒకరు. 1949 -51 మధ్య ఆయన డిఫెన్స్ అకాడమీలో పని చేశారు. 1965 - 66లో లడఖ్ లో ఒక దళానికి, 1969 - 70లో జమ్మూ ప్రాంతంలో ఇన్‌ఫాంట్రీ విభాగానికి కమాండర్‌గా వ్యవహ రించారు. 1970 - 72 మధ్య నాగాలాండ్, మణిపూర్‌లలో తిరుగుబాట్ల అణచివేత దళాలకు నేతృత్వం వహించారు. 1971 యుద్ధంలో రావు అందించిన సహకారం, దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతుంది. ఆ కాలంలో, ఆయన విభాగం 1971లో భారత - పాకిస్తా న్ యుద్ధంలో కూడా పాల్గొంది. సిల్హెట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసు కోవడంలో, ఈశాన్య బంగ్లాదేశ్ విముక్తికి కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధంలో కృష్ణారావు చూపిన ధైర్యం, సాహసోపేత నిర్ణయాలు, నాయకత్వ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పత కంతో సత్కరించింది. 1975 - 76 మధ్యకాలంలో, దేశ భవిష్యత్ రక్షణ కోసం పునర్వ్య వస్థీకరణ, ఆధునీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన 1978-79 మధ్య ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా పని చేశారు. తదనం తరం, పదోన్నతి పొందారు. 1979 - 81 మధ్య కాలంలో వెస్ట్రన్ కమాం డ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్- ఇన్ - చీఫ్ గా పని చేశారు. కృష్ణా రావు జూన్ 1, 1981 న ఆర్మీ స్టాఫ్ చీఫ్ గా నియమితులై, జూలై 1983 వరకు సమర్థ వంతంగా పని చేశారు. మార్చి 1982 నుండి జూలై 1983 వరకు సర్వీసులలో అత్యు న్నత నియామకం అయిన చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ కూడా అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బర్మా, బెలూచిస్తాన్ లలో పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల్లో విధులు నిర్వర్తించారు. ఆయన ఆర్మీ ఛీఫ్ గా 1983 లో పదవీ విరమణ చేసారు. కృష్ణా రావు సేవలను గుర్తించిన కేంద్రం ఆర్మీ చీఫ్‌గా రిటైరైన అనంతరం ఆయనకు గవర్నర్‌గా అవకాశం కల్పించింది. 1984-89 మధ్య నాగాలాండ్, మణిపూర్, త్రిపుర గవర్నర్‌గా ఆయన పని చేశారు. మధ్యలో 1988లో కొంతకాలం పాటు మిజోరం గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తిం చారు. 1989 - 90 మధ్య, తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో ప్రాక్సీ యుద్ధం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు, 1993 - 1998 మధ్య జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా తిరిగి పని చేశారు. ఉగ్ర వాదం, తిరుగు బాట్లతో అట్టుడికిన కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనేం దుకు కృషి చేశారు. ఆయన జనవరి 30 2016 న న్యూఢిల్లీలో మరణించారు.

# జగన్‌కు అధికారం సూట్ కాలేదు

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "జగన్‌కు అధికారం సూట్ కాలేదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు ఆయన అసలు నైజం బయటపడిందని, ఆయన తన స్వభావం మార్చుకోవాలని హితవు పలికారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 2027లో జగన్ చేపట్టనున్న పాదయాత్రపై ఆమె తీవ్రంగా స్పందించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు."ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే అతడికి అధికారం ఇచ్చి చూడాలని అబ్రహం లింకన్ అన్నారు. మనం జగన్‌కు అధికారం ఇచ్చి చూశాం. అతడి పనితీరు ఎలా ఉందో గమనించాం. జగన్‌కు అధికారం సూట్ కాలేదని అర్థమైంది" అని షర్మిల అన్నారు. జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని, అప్పటివరకు దేవుడు కరుణించడని, ప్రజలు కూడా ఆదరించరని ఆమె వ్యాఖ్యానించారు. 2027 జూలైలో చేపట్టే పాదయాత్ర గురించి ఇప్పుడే ఎందుకు ప్రకటించాలని షర్మిల ప్రశ్నించారు. "ఆ యాత్ర కేవలం అధికారం కోసమే తప్ప ప్రజల కోసం కాదు. మేం ఇప్పుడు ఉపాధి హామీ కూలీల కోసం యాత్ర చేస్తున్నాం. జగన్ ఎవరి కోసం, ఏ ప్రయోజనం కోసం యాత్ర చేస్తున్నారో చెప్పాలి" అని నిలదీశారు.
గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రజలకు చేసిందేమిటని షర్మిల ప్రశ్నించారు. "మద్యపాన నిషేధం హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నకిలీ మద్యంతో ఏరులై పారించి వేల కోట్లు సంపాదించారు. వేల ఏళ్ల నాటి రుషికొండను బోడిగుండు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల మధ్యకు ఎప్పుడైనా వచ్చారా? కనీసం సొంత పార్టీ నాయకులకైనా అపాయింట్‌మెంట్ ఇచ్చారా? కేవలం ఎన్నికలకు ముందు 'సిద్ధం' సభల పేరుతో హడావుడి చేశారు" అని తీవ్రంగా విమర్శించారు. వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని, ఇచ్చిన హామీలను ఎందుకు పట్టించుకోలేదని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ మళ్లీ గెలవాలంటే ఆయన తన ప్రవర్తన, నైజం మార్చుకోవడమే ఏకైక మార్గమని షర్మిల స్పష్టం చేశారు.

# జగన్‌కు దమ్ముంటే 11వ తేదీన అసెంబ్లీకి 11మంది సభ్యులతో రావాలి

- మొదటి పేజి తరువాయి
కల్తీ నెయ్యి అంశంపై చర్చించేందుకు దమ్ము, ధైర్యం ఉంటే ఈ నెల 11న జరిగే అసెంబ్లీ సమావేశాలకు 11 మంది సభ్యులతో రావాలని వైసీపీ అధినేత జగన్ కు సవాల్ విసిరారు.
ఇవాళ అమరావతిలో మీడియాతో మాట్లాడిన కొల్లు రవీంద్ర, జగన్ ఐదేళ్ల పాలనలో శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసే అపవిత్ర కార్యానికి తెరలేపారని తీవ్రంగా విమర్శించారు. కేవలం దోపిడీ కోసమే తనకు అనుకూలమైన డెయిరీలకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలు సడలించారని ఆరోపించారు. "4 లక్షల లీటర్ల ఆవుపాలు కావాలనే నిబంధనను ఎందుకు ఎత్తివేశారు? పాలే లేని డెయిరీలకు నెయ్యి ఆర్డర్లు ఇచ్చి, హవాలా రూపంలో ముడుపులు అందుకున్నారు" అని దుయ్యబట్టారు.రసాయనాలతో తయారు చేసిన ఈ నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు కూడా ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసిందని మంత్రి తెలిపారు. లడ్డూ కోసం వాడిన నకిలీ పదార్థాల్లో మోనో గ్లిజరైట్, మీటా క్యారటిన్, ఎసిడిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ వంటి రసాయనాలు వెలుగు చూశాయని వివరించారు. మోనో గ్లిజరైట్‌లో జంతు లేదా వెజిటేబుల్ కొవ్వు ఉండే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారని పేర్కొన్నారు. "జగనే ఒక కల్తీ. కల్తీ నాయకులతో గత ఐదేళ్లు కల్తీ ప్రభుత్వాన్ని నడిపారు. దైవంపై నమ్మకం లేకపోవడం వల్లే తిరుమలపై ఇలాంటి అపవిత్ర కుట్రలకు పాల్పడ్డారు. దేవుడితో ఆటలాడిన జగన్ అందుకు తగ్గ ఫలితం అనుభవించి తీరుతారు" అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

# దేశంలోని అత్యంత ప్రమాదకరస్థితిలోని మూడు డ్యామ్‌లలో మేడిగడ్డ

తెలంగాణ రాష్ట్రంలోని మేడిగడ్డ డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉందని కేంద్ర జల్‌శక్తి శాఖ వెల్లడించింది. డ్యామ్‌ల భద్రతపై టీడీపీ ఎంపీలు లక్ష్మీనారాయణ, శబరి పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ క్రమంలో మేడిగడ్డతో పాటు దేశంలోని వివిధ ప్రాజెక్టులపై కీలక సమాధానం ఇచ్చింది. దేశంలో 50 ఏళ్లకు పైబడిన డ్యామ్‌లు 1,681 ఉన్నాయని జల్‌శక్తి శాఖ తెలిపింది. గత సంవత్సరం వర్షాకాలం కంటే ముందు 6,524 డ్యామ్‌లు తనిఖీ చేశామని కేంద్రం వెల్లడించింది. వర్షాకాలం అనంతరం మరో 6,553 డ్యామ్‌లు తనిఖీ చేసినట్లు తెలిపింది. ఈ తనిఖీలలో మూడు డ్యామ్‌లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నట్లు వెల్లడైందని పేర్కొంది. వాటిలో తెలంగాణలోని మేడిగడ్డ, ఉత్తరప్రదేశ్‌లోని లోయర్ ఖజురి, ఝార్ఖండ్‌లోని బొకారో డ్యామ్‌లు ఉన్నట్లు వెల్లడించింది. మేడిగడ్డ డ్యామ్‌కు సంబంధించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు జల్‌శక్తి శాఖ తెలిపింది.

# మేమంతా ఒకే మాటపై ఉన్నాం

సీనియర్ కాంగ్రెస్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్.. పార్టీ నాయకత్వంతో తనకున్న విభేదాలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. గురువారం నాడు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సమావేశమైన అనంతరం, తామంతా ఒకే మాటపై ఉన్నామని స్పష్టం చేశారు. ఈ భేటీతో పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల చర్చకు ముగింపు పలికే ప్రయత్నం చేశారు. పార్లమెంట్ భవనంలోని ఖర్గే ఛాంబర్‌లో దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. ఉదయం 11:15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీలో మొదట కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. అయితే, చర్చలు ప్రారంభమైన కొద్దిసేపటికే ఆయన బయటకు వెళ్లిపోవడంతో ఖర్గే, రాహుల్, థరూర్ మధ్య ప్రైవేట్‌గా సంభాషణ కొనసాగింది. మధ్యాహ్నం 1:15 గంటలకు సమావేశం నుంచి బయటకు వచ్చిన థరూర్ ప్రశాంతంగా కనిపించారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, "మా మధ్య సమావేశం జరిగింది. చెప్పాలనుకున్నవన్నీ చెప్పాం. ఇప్పుడు మేమంతా ఒకే మాటపై ఉన్నాం" అని అన్నారు. అనంతరం సోషల్ మీడియాలో స్పందించిన ఆయన, ఈ చర్చలు స్నేహపూర్వకంగా, ఫలప్రదంగా జరిగాయని పేర్కొన్నారు. భారత ప్రజలకు సేవ చేసే క్రమంలో పార్టీ ముందుకు సాగుతున్నప్పుడు నాయకత్వం అంతా ఒకే తాటిపై ఉందని స్పష్టం చేశారు. పార్టీ పనితీరుపై థరూర్ అసంతృప్తితో ఉన్నారంటూ ఇటీవల వెలువడిన వార్తల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటారా అని మీడియా ప్రశ్నించగా, థరూర్ సానుకూలంగా స్పందించారు. తన నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్రంలో పార్టీకి కట్టుబడి ఉన్నానని పునరుద్ఘాటించారు. భేటీ తర్వాత, సోషల్ మీడియా పోస్ట్ ద్వారా థరూర్ రెండుసార్లు ఐక్యత సందేశాన్ని వినిపించడంతో.. పార్టీలో నెలకొన్న ఊహాగానాలకు ప్రస్తుతానికి తెరపడినట్లేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# పాకిస్థాన్‌కు వెళ్లొద్దు...

పాకిస్థాన్‌లో నెలకొన్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా, ఆ దేశానికి ప్రయాణాలు పెట్టుకోవద్దని అమెరికా తమ పౌరులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఉగ్రవాదం, నేరాలు, అంతర్యుద్ధం, కిడ్నాపుల వంటి ప్రమాదాలు పొంచి ఉన్నందున పాకిస్థాన్ ప్రయాణ ప్రణాళికలను పునఃసమీక్షించుకోవాలని అమెరికా విదేశాంగ శాఖ సూచించింది. ఈ మేరకు గురువారం కొత్త ట్రావెల్ అడ్వైజరీని విడుదల చేసింది. పాకిస్థాన్‌కు 'లెవెల్ 3' కేటగిరీ హెచ్చరిక జారీ చేసినట్లు వెల్లడించింది. లెవెల్ 3 అంటే అధిక ప్రమాదం ఉన్న ప్రాంతమని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని అర్థం.ప్రధాన రవాణా కేంద్రాలు, మార్కెట్లు, హోటళ్లు, షాపింగ్ మాల్స్, సైనిక స్థావరాలు, విమానాశ్రయాలు, రైళ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రార్థనా స్థలాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వ భవనాలే లక్ష్యంగా దాడులు జరగవచ్చని అమెరికా విదేశాంగ శాఖ తన అడ్వైజరీలో వివరించింది. ముఖ్యంగా బలూచిస్థాన్ ప్రావిన్స్, ఖైబర్ పఖ్తుంఖ్వా (కేపీ) ప్రావిన్స్, గతంలో కేంద్ర పాలిత గిరిజన ప్రాంతాలుగా (ఫీటూ) ఉన్న ప్రదేశాలకు 'లెవెల్ 4' హెచ్చరిక జారీ చేసింది. ఈ ప్రాంతాలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దని స్పష్టం చేసింది. ఈ ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు, సాధారణ పౌరులే లక్ష్యంగా హత్యాయత్నాలు, కిడ్నాపులు సర్వసాధారణమని పేర్కొంది. పాకిస్థాన్ మూలాలున్న అమెరికన్ పౌరులకు కూడా ఈ హెచ్చరిక వర్తిస్తుందని స్పష్టం చేసింది. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వాలలో ఉగ్రవాదులు తరచూ దాడులకు పాల్పడుతున్నారని, కరాచీ, ఇస్లామాబాద్ వంటి ప్రధాన నగరాల్లోనూ దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయని అడ్వైజరీలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో అనుమతి లేకుండా నిరసనలు చేయడం చట్టవిరుద్ధమని, నిరసనలకు సమీపంలో ఉన్నా భద్రతా దళాల నిఘాకు
గురయ్యే ప్రమాదం ఉందని అమెరికా హెచ్చరించింది. గతంలో నిరసనల్లో పాల్గొన్న అమెరికన్ పౌరులను నిర్బంధించినట్లు గుర్తు చేసింది. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రభుత్వం, సైన్యం లేదా అధికారులను విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా నిర్బంధించే అవకాశం ఉందని తెలిపింది.
ఇదిలా ఉండగా, జనవరి 21 నుంచి 75 దేశాలకు చెందిన వలస వీసాల ప్రాసెసింగ్‌ను ట్రంప్ ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ జాబితాలో పాకిస్థాన్, బంగ్లాదేశ్ కూడా ఉన్నాయి. అమెరికా వీసా ఆంక్షలపై స్పందించిన పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం, ఈ నిలిపివేత తాత్కాలికమేనని ఆశిస్తున్నట్లు, త్వరలోనే సాధారణ ప్రాసెసింగ్ తిరిగి ప్రారంభమవుతుందని భావిస్తున్నట్లు పేర్కొంది.

# మగవారి అందాల గురించి మాట్లాడే జగన్ మాపై విమర్శలు చేయడమా?

ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఒక కళాకారుడితో కలిసి తాను డాన్స్ చేస్తే జైల్లో వేస్తానని జగన్ వ్యాఖ్యానించడం దుర్మార్గమని, అసలు ఆయనకు ఆడ, మగ తేడా కూడా తెలియకపోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. మగవారి అందాల గురించి మాట్లాడే జగన్, మంత్రులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎత్తిపొడిచారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన సుభాష్, జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. శాంతి స్వరూప్ అనే కళాకారుడు ఆడవేషం ధరించిన పురుషుడనే కనీస విషయం కూడా జగన్‌కు తెలియకపోవడం విచారకరమన్నారు. ఈ విషయంపై కనీసం వారి పార్టీలోని మాజీ మంత్రి రోజాను అడిగినా తెలిసిపోయేదని చురక అంటించారు. ఇంట్లో సెట్టింగులు వేసుకునే జగన్‌కు తమ జిల్లాలో జరిగే సంక్రాంతి సంబరాల సంస్కృతి ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. పోలీసుల బట్టలిప్పి చూస్తానంటూ జగన్ చేసే విచిత్ర వ్యాఖ్యల అర్థం ఆయనకే తెలియాలని అన్నారు.బడుగు, బలహీన వర్గాల నాయకులను 'వాడు', 'వీడు' అంటూ జగన్ అవమానించడం సరికాదన్నారు. తమ నాయకుడు సంస్కారం నేర్పారు కాబట్టే తాము జగన్‌ను వ్యక్తిగతంగా దూషించడం లేదని స్పష్టం చేశారు. సంక్రాంతికి, గణతంత్ర దినోత్సవానికి కనీసం జెండా ఎగరేయడానికి కూడా బయటకు రాని జగన్, వేడుకలను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఏడాది కూడా తమ సంస్కృతిని చాటేలా ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తామని సవాల్ విసిరారు.జగన్ తన కోటలో ఉండే చీకటి గది నుంచి బయటకు వచ్చి, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని మంత్రి సుభాష్ హితవు పలికారు. కోటరీని మార్చుకోమని విజయసాయి రెడ్డి ఇస్తున్న సలహాను పాటిస్తే జగన్‌కే మంచిదని సూచించారు.

# ముగిసిన అజిత్ పవార్ అంత్యక్రియలు.. హాజరైన అమిత్ షా, నితిన్ గడ్కరీ

- మొదటి పేజి తరువాయి
నిన్న ఉదయం విమాన ప్రమాదం జరిగింది. రన్ వే పైకి దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్ తో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

# ఏపీలో హోంగార్డు ఆస్తులు రూ.20 కోట్లు...

- మొదటి పేజి తరువాయి
ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఉదయం మెరుపుదాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో అతడు ఆదాయానికి మించి సుమారు రూ. 20 కోట్ల విలువైన అక్రమాస్తులు ఉన్నట్లు గుర్తించారు.
శ్రీనివాసరావు గతంలో సుమారు 15 ఏళ్ల పాటు ఏసీబీ విభాగంలోనే హోంగార్డుగా పనిచేయడం గమనార్హం. ఆ సమయంలో ఏసీబీ చేపట్టే దాడుల రహస్య సమాచారాన్ని ముందుగానే తెలుసుకుని, అవినీతి అధికారులకు చేరవేసేవారని, అందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్నారని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంతోనే గతంలో అతడిని ఏసీబీ నుంచి జిల్లా పోలీస్ కార్యాలయానికి బదిలీ చేశారు. అయినప్పటికీ, పాత పరిచయాలతో తన అక్రమ కార్యకలాపాలను కొనసాగించినట్లు తెలుస్తోంది.విజయనగరం, విశాఖపట్నం, గుర్ల మండలంలోని శ్రీనివాసరావు ఇళ్లు, కార్యాలయాలతో పాటు అతడి బంధువులు, స్నేహితుల ఇళ్లపైనా ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పలు విలాసవంతమైన భవనాలు, భూముల పత్రాలతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ దాదాపు రూ. 20 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.ఈ ఘటనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ అవినీతి వ్యవహారంలో ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# జగన్‌కు కౌంటర్ ఇచ్చిన లేడీ గెటప్ శాంతిస్వరూప్...

రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ మహిళతో అశ్లీల నృత్యాలు చేశారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై జబర్దస్త్ కళాకారుడు, 'లేడీ గెటప్' శాంతి స్వరూప్ తీవ్రంగా స్పందించారు. మంత్రి సుభాష్‌తో డ్యాన్స్ చేసింది తానే అని, తానేమీ మహిళను కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక వీడియో విడుదల చేస్తూ, "లేడీకి, లేడీ గెటప్‌కి తేడా తెలియకుండా నువ్వెలా సీఎం అయ్యావు అంటూ మిమ్మల్ని సోషల్ మీడియా కామెంట్స్‌లో అడుగుతున్నారు. జగన్ గారూ, మీరంటే నాకు అభిమానం. మీ నేతలకు నేను తెలుసు కదా! మాట్లాడేటప్పుడు మీకు తెలియకపోతే కనీసం మీ వాళ్లనైనా అడిగి తెలుసుకోండి. అక్కడ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో డ్యాన్స్ చేసింది నేనే... అమ్మాయి కాదు" అని పేర్కొన్నారు జనవరి 15న సంక్రాంతి సంబరాల్లో భాగంగా హైపర్ ఆది టీమ్‌ను మంత్రి సుభాష్ పిలిచారని, అందులో భాగంగానే తాము ప్రదర్శన ఇచ్చామని వివరించారు. కళాకారుల కోరిక మేరకే మంత్రి వేదికపైకి వచ్చి రెండు స్టెప్పులు వేశారని, ఆయన తన వద్దకు వచ్చి డ్యాన్స్ చేయలేదని, తానే ఆయన వద్దకు వెళ్లి డ్యాన్స్ చేశానని తెలిపారు. అది రికార్డింగ్ డ్యాన్స్ కాదని, వేలమంది ప్రేక్షకుల సమక్షంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం అని శాంతి స్వరూప్ అన్నారు. "ప్రజలను ఎంటర్‌టైన్ చేయడానికి మంత్రి రెండు స్టెప్పులు వేస్తే, మీరు ఆయన్నీ, మమ్మల్నీ ఇబ్బంది పెడుతున్నారు. మీరు మాట్లాడిన వీడియో చూసి చాలా బాధ కలిగింది. ఒకటికి రెండుసార్లు ఆలోచించి మాట్లాడితే బాగుండేది" అని హితవు పలికారు.ఈ వివాదానికి ముందు, తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో భీమవరం నియోజకవర్గ నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతూ, కూటమి పాలనలో "ఆటవిక రాజ్యం" నడుస్తోందని, "అసలు మనం నాగరిక ప్రపంచంలో ఉన్నామా?" అనిపిస్తోందని విమర్శించారు.

# కందుకూరు అభివృద్ధి, అవినీతిపై చర్చకు సిద్ధమా ?

- వైసీపీ ఇంచార్జ్ బుర్రాకు ఎమ్మెల్యే ఇంటూరి సవాల్
- ఎమ్మెల్యేగా, రియల్ వ్యాపారిగా నువ్వు చేసిన ఘనకార్యాలన్నీ మాకు తెలుసు
- కబ్జా దారులను పక్కన పెట్టుకొని నాపై విమర్శలా?
- మీ నేతలు ఎంత దోచుకున్నారో ఆధారాలు ఉన్నాయి బయట పెట్టమంటారా ?
- నా ఇంటి మీదకు వస్తానంటావా ? వచ్చి చూడు.. తెలుస్తుంది
- అప్పుడప్పుడు వచ్చిపోతూ బురద జల్లి పోతుంటే చూస్తూ ఊరుకోవాలా ?
- నీ ఇంచార్జి పదవి ఎప్పుడు ఊడుతుందో ముందు చూసుకో
- అవినీతికి పుట్టినిల్లు మీ వైసీపీ
- వీలుంటే అభివృద్ధికి సహకరించు
- 2029 లో మళ్లీ గెలిచేది మేమే
- మీడియా సమావేశంలో నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, జనవరి 29:**

కందుకూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అవినీతిపై దమ్ముంటే తనతో ముఖాముఖి చర్చకు రావాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ కు సవాల్ విసిరారు. నెలకో రెండు నెలలకో ఒకసారి వచ్చి, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసి వెళుతుంటే, ఇక ఎంత మాత్రం సహించేది లేదని ఫైర్ అయ్యారు. మరోసారి అనవసరంగా మాట్లాడితే ఆయన అవినీతి పురాణాన్ని బయటకు తీస్తానని బుర్రాను తీవ్రంగా హెచ్చరించారు . కందుకూరులోని టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

**లింగసముద్రం జడ్పిటిసి పెద్ద కబ్జాదారు...:** ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ లింగసముద్రం మండలం పెదపవనిలో జరిగిన గ్రావెల్ విషయాన్ని భూతద్దంలో చూపిస్తూ, బుర్రా మధుసూదన్ తనపై అసత్యాలు మాట్లాడారని అన్నారు. 863/1 సర్వే నెంబరులో రేవతి నే మహిళ దగ్గర హనుమంతరావు భూమిని కొనుగోలు చేశాడని చెప్పారు. అయితే లింగసముద్రం వైసిపి జడ్పిటిసి చెన్ను నళిని పద్మ ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించడమే కాక, 70 సంవత్సరాల వయసున్న హనుమంతరావుపై దాడి చేసి ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించారని గుర్తుచేశారు. 2023లో 8 ఎకరాల భూమిని ఫ్రీ హోల్డ్ చేయించి, కోట్ల విలువైన భూమిని కొట్టేసేందుకు జడ్పిటిసి ప్లాన్ చేశారని చెప్పారు. ఈ ప్రభుత్వంలో వారి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశానన్న కోపంతో, తనమీద అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని నాగేశ్వరరావు అన్నారు. ఈ వ్యవహారంలో పంచాయతీ కార్యదర్శి సస్పెండ్ కావడానికి జడ్పిటిసి ఫ్యామిలీయే కారణమన్నారు. నకిలీ పొజిషన్ సర్టిఫికేట్ తెచ్చుకొని, పెదపవనిలో పీర్లచావిడి స్థలాన్ని కూడా జడ్పిటిసి పద్మ ఆక్రమించేందుకు ప్రయత్నించగా ముస్లింలు అడ్డుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. తాను ముస్లింలకు న్యాయం చేసినందుకు తనపై కక్షగట్టారన్నారు. ఆక్రమణలలో ఆరితేరిన జడ్పిటిసిని వెనకేసుకురావడం సిగ్గుపడాల్సిన విషయమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.

**వైసీపీ నేతల అవినీతి కొండంత...:** గడిచిన వైసిపి ప్రభుత్వంలో మండలస్థాయి నాయకుల దోపిడీకి అంతే లేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. జగనన్న లేఅవుట్ల పేరుతో భూమిని రెండు మూడు రెట్లకు అమ్మి జేబులు నింపుకున్నారని అన్నారు. మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పిటిసిలు, ముఖ్య నేతలు అందరికీ అవినీతిలో భాగం ఉందన్నారు. నియోజకవర్గస్థాయి నాయకుడు ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే, ఆ ఆధారాలను వైసీపీ ఎమ్మెల్సీ మీడియాలో పెట్టడం నిజం కాదా అని ప్రశ్నించారు. ట్రాక్టర్ ఇసుకను 5 వేలకు అమ్ముకున్న ఘనత మీ పార్టీదేనని ఎమ్మెల్యే విమర్శించారు. మద్యం షాపులు అడ్డం పెట్టుకొని ఏ రేంజ్ లో దోచుకున్నారో కూడా తనకు తెలుసన్నారు. వీటికి ఆధారాలన్నీ తమ దగ్గర ఉన్నాయని ఎమ్మెల్యే ప్రకటించారు. వైసిపి పార్టీయే అవినీతి నుంచి పుట్టుకొచ్చిందన్నారు. 2029 లో కూడా ఆ పార్టీ గెలిచి పరిస్థితి లేదన్నారు.

**బ్లీచింగ్ అమ్ముకున్న బుర్రా..:** ఇక బుర్రా మధుసూదన్ అవినీతి గురించి ఎంత చెప్పినా తరగదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. కనిగిరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కక్కుర్తి తో బ్లీచింగ్ పౌడర్ కూడా అమ్ముకున్నారని, దాని కారణంగా ఒక అధికారి చనిపోయాడని ఎమ్మెల్యే ఆరోపించారు. కనిగిరిలో జడ్పిటిసిలకు డబ్బులు ఎగ్గొడితే, వారంతా మీడియా ముందుకు వచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్ మణికొండలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మధుసూదన్ ఏయే ఘనకార్యాలు చేశాడో తనకు తెలుసన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా కళ్ళున్న కబోదిలా మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. బుర్రా వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లేందుకు తనకు సంస్కారం అడ్డువస్తోందన్నారు. తన మౌనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దన్నారు. తన ఇల్లు, ఆఫీసు ముట్టడిస్తానని బుర్రా ప్రగల్భాలు పలుకుతున్నాడని, ఒకసారి వచ్చి చూస్తే ఏం జరుగుతుందో తెలుస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వార్నింగ్ ఇచ్చారు. తమ పాలనలో ఇన్చార్జిలు అన్న పదమే లేదని స్పష్టం చేశారు. మధుసూదన్ ఇంకోసారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు.

**కల్తీ నెయ్యి పాపం వైసీపీదే...:** కోట్లమంది పవిత్రంగా భావించే తిరుపతి లడ్డులో, కల్తీ నెయ్యి వాడి, వైసిపి పాపం మూట కట్టుకుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. రసాయనాలతో నెయ్యి తయారుచేసి భక్తుల మనోభావాలతో ఆటలాడుకున్నారని అన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు కాబట్టే, ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. గతంలో నియోజకవర్గంలో భారీ వర్షాలతో పంటలన్నీ నష్టపోతే, జిల్లా మంత్రిగా ఉండి కూడా కనీసం రైతులను పరామర్శించలేదని కాకాణి గోవర్ధన్ రెడ్డి పై ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తి కందుకూరుకు వచ్చి తనని విమర్శిస్తుంటే నవ్వొస్తుందన్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి కనిపిస్తుందని, వైసీపీ నేతలకు కళ్ళు పనిచేస్తుంటే, అవన్నీ ప్రత్యక్షంగా చూడొచ్చని అన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రజలకు మేలు చేసి, వారి ఆశీర్వాద బలంతో 2029 ఎన్నికల్లో మరోసారి గెలిచి చూపిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు చిలకపాటి మధుబాబు చదలవాడ కొండయ్య, రాయపాటి శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

పెన్ పవర్

MARKAPURAM మార్కాపురం

మార్కాపురం - ప్రకాశం

# డిసెంబర్ 5, 6 తేదీల్లో బాలల ప్రపంచ తెలుగు మహాసభలు

- లోగో ఆవిష్కరించిన మంత్రి సత్య కుమార్ - ఏర్పాట్లపై దృష్టి సారిస్తామన్న కలెక్టర్

- కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు










**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 29**

బాలల ప్రపంచ తెలుగు మహాసభలు ఈ ఏడాది డిసెంబర్ 5, 6 తేదీలలో ఒంగోలులోని నెక్స్ట్ జెన్ పాఠశాలలో నిర్వహించనున్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జరిగే ఈ మహాసభలకు సంబంధించిన లోగో ఆవిష్కరణ కార్యక్రమం పరిష్యత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం ఈ పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, అతిథులుగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్, కలెక్టర్ పి. రాజాబాబు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, పి.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య అతిథులుగా పాల్గొని లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ తెలుగు అనేది కేవలం ఒక భాష మాత్రమే కాదని, మన సంస్కృతికి, వారసత్వానికి ప్రతీక అని చెప్పారు. భాషను విస్మరిస్తే అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోతామన్నారు. మన భాష గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసి, దానిని ఆవశ్యకతను కొనసాగించేలా బాలల కోసం ప్రత్యేకంగా తెలుగు మహాసభలు ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. తాను కూడా తెలుగులోనే చదువుకున్నానని, మనలో సృజనాత్మకతకు, ఉన్నత స్థానానికి ఎదిగేందుకు మాతృభాష ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఇతర భాషలలో పరిజ్ఞానం పెంచుకుంటూనే, మాతృభాషపై మమకారాన్ని కొనసాగించుకోవలసి ఉందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ( జీవోలు ) కూడా తెలుగులోనే జారీ చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. కలెక్టర్ మాట్లాడుతూ 50కి పైగా దేశాల నుంచి పిల్లలు, పలువురు ప్రభుత్వ పెద్దలు పాల్గొనే ఈ మహాసభలకు ఒంగోలు నగరం ఆతిథ్యం ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. వీటిని దిగ్విజయంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఇప్పటినుంచే దృష్టి సారిస్తామన్నారు. పట్టాభిరామ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించినట్లు చెప్పారు. తెలుగు భాషను గౌరవించుకుంటూ దాని వారసత్వాన్ని కొనసాగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ మహాసభల నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహాసభల నిర్వహణ తీరును వివరించారు. 16 ఏళ్ల లోపు బాల బాలికలు ఇందులో పాల్గొంటారన్నారు. రాష్ట్రపతి, ఐదు రాష్ట్రాల గవర్నర్లు, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ మహాసభల్లో పాల్గొనేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రపతిని ఆహ్వానించే విషయంలో సహకరించాలని మంత్రి సత్య కుమార్ ను ఆయన కోరారు. ఈ మహాసభలకు చాలా సమయం ఉన్నందున సాంస్కృతిక కార్యక్రమాలు, అవధానం, నాటకాలు, కవి సమ్మేళనం వంటి రంగాలలో పిల్లల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, పాఠశాల యాజమాన్యం, పలువురు కవులు, సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.

# ఆశ, నిరాశల మధ్య మామిడి రైతులు

**జాడలేని ఉద్యానశాఖ అధికారులు**


**అధిక ఖర్చులతో,సరియైన దిగుబడిలేక రైతులు బెంబేలు**

**సాంకేతిక సలహాలు ఇచ్చేవారులేక రైతులు ఇబ్బందులు.**

**మండలంలో 5700 ఎకరాల్లో సాగులో మామిడి పంట.**

**ప్రభుత్వ సబ్సిడీలపై ఉద్యానరైతులకు కొరవడిన అవగాహన.**

**వ్యాపారస్తులు/దళారీల మాయాజలంతో ధరల పతనం.**







**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి**

ఫలాల్లో రారాజు మామిడి, కానీ ఆ మామిడి సాగు చేస్తున్న రైతులు మాత్రం తీరని కష్టాలను చవిచూస్తున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వలన గాలి, మంచు, తెగుళ్ల ప్రభావంతో మామిడి దిగుబడి యేటాయేటా తగ్గిపోతూనే ఉంది. అసలే పంటలు అంతంత మాత్రమే దిగుబడి వస్తుంటే, వాతావరణంలో వచ్చే మార్పులు వలన వచ్చిన పంట కాస్త కూడా నిలవడం లేనందున మామిడి రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత యేడు పూర్తిగా నష్టాలు చవిచూసిన మామిడి రైతులు, ఈ యేడు ఆశ, నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలో అధిక శాతం రైతులు మామిడి పంటనే జీవనాధారంగా చేసుకోవడంతో, మామిడి పంట ఇక్కడ ఎక్కువగా కొనసాగుతుంది. ఇక్కడ పండే బంగినపల్లి రకం కాయలను వ్యాపారులు విక్రయాలు జరిపి దేశ, విదేశాలకు కూడా తరలిస్తుంటారు. గుడ్లూరు మండలంలో సుమారు 5700 ఎకరాల్లో మామిడి పంట సాగు చేస్తున్నారు. ఈ సారి పూత ముందుగానే ఆశించిన మేరా వచ్చినా, పూత చాలాచోట్ల పిందె రూపం దాల్చకపోవడం, కొన్నిచోట్ల ఆరాకోరా పిందెలు మాత్రమే వస్తుండటంతో మామిడిరైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పూతమీద తోటలు విక్రయాలు జరగవలసి ఉండగా, అవి దాదాపు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రతియేటా కొన్ని మామిడితోటలు పూతమీద విక్రయించి కొంత సొమ్మును జమ చేసుకోవడమో, మందులు కూలీల ఖర్చులకు వాడుకునే వారు. పూతమీద నమ్మకం లేక అవి పూర్తిగా నిలిచిపోవడంతో మోపెడు ఖర్చులతో మామిడి రైతులు నిరాశలో ఉన్నారు. పూత ఉన్నా, పిందెలు తక్కువ వస్తూఉండటంతో పిందెలు పడ్డాక వాటిని చూసి తోటల విక్రయాలు చేసే ఆలోచనలో చాలా మంది కొనుగోలుదారులు, వ్యాపారస్తులు ఉన్నారు. దీనితో పిందె పడేందుకు, పడిన పిందె నిలిచేందుకు అదనపు మందులను, అధిక ఖర్చులతో కొనుగోలు చేసి తమ తోటలకు పిచికారీ చేస్తున్నారు. సాంకేతిక సలహాలు, సూచనలు అందించే ఉద్యానశాఖ అధికారులు జాడలేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తోటల పెంపకం, పూత దశలో సస్యరక్షణ, అధిక దిగుబడికి యాజమాన్యం మరియు ఎగుమతులకు మార్గనిర్దేశం చేసేవారు కరువయ్యారు. అధికారులు క్షేత్రస్థాయికి రాకపోవడంతో తెగుళ్ల నివారణ, సాగు పద్ధతులపై అవగాహన లోపించి, పంట దిగుబడి సరిగాలేక నష్టాల ఊబిలోకి వెళుతుండటంతో తోటలను నరికేస్తున్న పరిస్థితులు కూడా అక్కడక్కడా నెలకొన్నాయి. క్షేత్రస్థాయిలోకి వచ్చి రైతులకు ఉద్యానశాఖ అధికారులు అవగాహన కల్పించకపోవడం, దుకానదారుల సలహాలతో ముందుకు తీసుకొని పిచికారీ చేయడం , అవి కొన్ని చోట్ల వికటించడం, తెగుళ్లసోకినప్పుడు సరియైన అవగాహన ఉద్యానశాఖ నుండి కొరవడిందని రైతులు వాపోతున్నారు. చివరగా అనేక వాతావరణ పరిస్థితులు, తెగుళ్లు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని పంట చేతికి వచ్చే సమయానికి వ్యాపారస్తులు, దళారీల సిండికేటు మాయాజాలంతో సరియైన రేట్లు ఉండక పోవడంతో ఫలరాజును పండించే రైతులు ఏటాఏటా తీవ్ర నష్టాలనే చవిస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి, అధికారులను క్షేత్రస్థాయికి వెళ్లేలా చేసి, అధిక దిగుబడి వచ్చేలా మామిడి రైతులకు విలువైన సలహాలను అందేలా చూసి, మంచి ధరలకు విక్రయాలు జరిగేలా చూడాలని, ప్రభుత్వం ఉద్యాన రైతులకు ఇచ్చే సబ్సిడీలపై అవగాహన కల్పించాలని మామిడిరైతులు కోరుతున్నారు.

# అజిత్ పవార్‌కు మాగుంట నివాళులు



**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 29**

బారామతిలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్య క్రియలలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బులుసు అపర్ణకు ఉషశ్రీ పురస్కారం

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జనవరి 29**



ప్రముఖ ద్విశతావధాని బులుసు అపర్ణకు ఉషశ్రీ సంస్కృతి పురస్కారాన్ని అందజేయాలని ఉషశ్రీ మిషన్ నిర్ణయించింది. మార్చి 15 వ తేదీన ఈ కార్యక్రమం హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటవుతుంది. ప్రముఖ ప్రవచనకర్త, ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి ధర్మసందేహాల కార్యక్రమాన్ని రెండు దశాబ్దాలపాటు నిర్వహించిన ఉషశ్రీ పేరున ఈ పురస్కారాన్ని మిషన్ 2002 సంవత్సరం నుంచి అందజేస్తోంది. దాశరథి రంగాచార్య, పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, మాడుగుల నాగఫణి శర్మ, బేతవోలు రామబ్రహ్మం, రాళ్లబండి కవితాప్రసాద్, పుల్లెల శ్రీరామచంద్రుడు, గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, తాతా సందీప శర్మ, గరికపాటి నరసింహారావు, డాక్టర్ అనంతలక్ష్మి, సామవేదం షణ్ముఖ శర్మ, ధూళిపాళ మహాదేవమణి, కంభంపాటి కృష్ణతేజ సోదరులు, తదితరులకు ఇంతవరకూ ఈ పురస్కారాన్ని అందజేసింది. వచ్చే ఏడాది ఉషశ్రీ శతజయంతిని నిర్వహించడానికి మిషన్ సిద్ధమవుతోంది. ఉషశ్రీ మార్గంలో నడిచేవారికీ, యువతకు స్ఫూర్తిని కలిగించేవారికి మిషన్ పురస్కారాలను అందిస్తోంది.

## చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి నిమ్మలకు వినతి

### ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 29**

ఏపీ సచివాలయంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామ నాయుడుని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, పూడికలతో నిండిన చెరువులను అభివృద్ధి చేయటం ద్వారా పంట పొలాలకు భూగర్భ జలాలు సంవృద్ధిగా అందుతాయని రైతులకు మేలు చేసే చెరువుల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.. అదే విధంగా గిద్దలూరు పట్టణంలోని సగిలేరు వాగు మరమ్మత్తులకు ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందచేసినట్లు, సగిలేరు వాగు మరమ్మత్తులకు కూడా త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి చెరువులు, సగిలేరు వాగు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు అశోక్ రెడ్డి తెలిపారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు, స్కూల్ శానిటేషన్ వర్కర్స్

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 29**

ఫిబ్రవరి 12వ తేదీన జరుగు జాతీయ సమ్మెలో గిద్దలూరు మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, స్కూల్ శానిటైజర్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నామని , గురువారం గిద్దలూరు ఎంఈఓ కార్యాలయం నందు సమ్మె నోటీసు ను అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం పథకం కార్మిక సంఘం నాయకులు ఏ కుమారి, స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం మేరీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టంగా తీసుకొస్తున్న లేబర్ కోడలు రద్దు చేయాలని, ప్రతి కార్మికురాలికి కనీస వేతనం ఇవ్వాలని, చేస్తున్న పనికి భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకులు ఎన్ లక్ష్మీదేవి, కె నర్సమ్మ, స్కూల్ శానిటైజర్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనిత, దేవి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలి

### - ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు - ఉమ్మడి జిల్లాలోని కందుకూరు, మార్కాపురం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 29**






ఉమ్మడి ప్రకాశం, మార్కాపురం జిల్లాలోని మార్కాపురం, కందుకూరు సబ్డివిజన్లకు చెందిన డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ లో హర్షవర్ధన్ రాజు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ముఖ్యంగా గ్రేవ్,నాన్గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో కేసులు, పెండింగ్లో ఉన్న నాన్బెయిలబుల్ వారెంట్లు, రోడ్డు ప్రమాదాలు, దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ఆయా సబ్డివిజన్లలోని సీసీ కెమెరాల పనితీరు, ఎన్ఫోర్స్మెంట్, ఇతర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో గ్రేవ్ కేసుల విచారణను వేగవంతం చేసి, శాస్త్రీయ పద్ధతుల్లో ఆధారాలు సేకరించి ముద్దాయిలను అరెస్ట్ చేయాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్,ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు త్వరగా తెప్పించి నిర్ణీత సమయంలో కోర్టులో ఛార్జీషీట్ దాఖలు చేయాలని ఎస్పీ సూచించారు. మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి నిర్ణిత గడువులో ఛార్జ్ షీట్ వేయాలని, భాదితులకు న్యాయం అందేవిధంగా చూడాలన్నారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకుని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, దొంగతనాలు, దోపిడీల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్, నైట్ బీట్స్ బలోపేతం చేసి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే నాన్బెయిలబుల్ వారెంట్లు ఎలాంటి పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, సంబంధించిన రికార్డ్స్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవాలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, అవి సక్రమంగా పనిచేసే విధంగా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో పాతముద్దాయిలపై నిఘా పెట్టాలని, ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ పెంచి అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, నిరంతర వాహన తనిఖీలు చేపట్టాలని, గతంలో కంటే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించేందుకు ఇంకా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుని బ్లాక్ స్పాట్స్ను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, బాల్య వివాహాలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. కెమెరాలు,డ్రోన్ ల యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేసి ఏర్పాటు చేసే విధంగా చూడాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో గుర్తించి ప్రజల సహకారంతో వాటిని శుభ్రం చేయాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే... అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, కందుకూరు డిఎస్పీ సిహెచ్. వి. బాలసుబ్రమణ్యం, ఎస్బి డిఎస్పీ చిరంజీవి, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సబ్ డివిజన్ సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి...

### ఎస్టీయూ రూపొందించిన ఎస్ఎస్సీ బుల్లెట్ క్యూ స్టడీ మెటీరియల్ పంపిణీ



**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 29**

పదో తరగతి విద్యార్థులకు నాణ్యమైన అధ్యయన సామగ్రి అందించి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఎస్టీయూ ఏపీ పుల్లలచెరువు మండల శాఖ ముందడుగు వేసింది.ఎస్టీయూ రూపొందించిన ఎస్ఎస్సీ బుల్లెట్ క్యూ స్టడీ మెటీరియల్ను జిల్లా పరిషత్ హైస్కూల్ పీ.వి.పల్లి 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం గురువారం ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఇమ్మడిశెట్టి లక్ష్మీనాగేశ్వరరావు సహకారంతో నిర్వహించారు.మొత్తం 75 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుల్లలచెరువు మండల విద్యాశాఖ అధికారులు ఎం.వి. భాస్కర్, ఎం.జె. ఇందిరా ప్రసాద్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.చదువుపై దృష్టి సారించి లక్ష్య సాధనతో ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా, మార్కాపురం జిల్లా ఎస్టీయూ గౌరవాధ్యక్షులు, జిల్లా పరిషత్ పీ.వి.పల్లి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు డి. రామదాసు మాట్లాడుతూ పీ.వి.పల్లి పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి ప్రథమ బహుమతిగా రూ.10,116, ద్వితీయ బహుమతిగా రూ.5,116 అందజేస్తామని ప్రకటించారు. అలాగే తృతీయ బహుమతిగా ఇమ్మడిశెట్టి లక్ష్మీనాగేశ్వరరావు రూ.3,116 అందజేస్తారని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.బహుమతులు ప్రకటించిన డి. రామదాసు, ఇమ్మడిశెట్టి లక్ష్మీనాగేశ్వరరావులకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ పుల్లలచెరువు మండల శాఖ అధ్యక్షులు సి. జయమ్మ, ప్రధాన కార్యదర్శి తార్యానాయక్, మార్కాపురం జిల్లా ఎస్టీయూ గౌరవాధ్యక్షులు డి. రామదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్. దేశ నాయక్, రాష్ట్ర కౌన్సిలర్ ఎం. పూర్ణయ్య, జిల్లా కార్యదర్శి ఎం. లక్ష్మీనారాయణ, ఎస్టీయూ నాయకులు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యలమంద, పీ.వి.పల్లి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు కావాలన్నదే లక్ష్యం

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 29**



రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు ఆదేశముల మేరకు రాష్ట్ర బీసీ మహిళ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ జాడి. శ్వేత రాచర్ల మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల , కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన బిసి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయా లేదా అన్న అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపిన శ్వేత , ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలవ్వాలన్నదే తమ లక్ష్యమని, హాస్టల్లో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిసి విద్యార్థులే సమాజ భవిష్యత్తు. వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా చదువులో ముందుకు సాగాలన్న సంకల్పంతో ఉన్నారన్నారు. వారికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే" అని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ, కష్టపడి చదివే తత్వంతో ఉన్నత లక్ష్యాలు సాధించాలని, రాబోయే పరీక్షల్లో విజయం సాధించి సమాజంలో గౌరవనీయ స్థానం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ డి. మేరీ మంజుల, కస్తూరిబా గాంధీ పాఠశాల హెడ్మాస్టర్ దద్దాల .మాలకొండమ్మ ,139 కులాల రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఓ. వెంకటయ్య యాదవ్, గిద్దలూరు పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అద్దంకి మధుసూధనరావు, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు జంగాల. బాలయ్య ,యాదవ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎన్. పీరయ్య, శాలివాహన నాయకులు సుండి. వెంకటరమణ, దగ్గుబాటి. శేఖర్, కోటపాటి. ప్రసాద్,ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై ముఠాకు లేబర్ కోడ్స్ నోటీసు

### నోటీసు అందిస్తున్న సిఐటియు కార్యదర్శి చిరుపల్లి అంజయ్య.



**దొనకొండ జనవరి 29 పెన్ పవర్**

స్థానిక మండలంలోని దొనకొండ సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ సప్లై కార్యాలయం నందు 12.2.2026వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సివిల్ సప్లై ముఠా కార్మికులు సిబ్బందికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ కార్మిక సంఘాల పిలుపుమేరకు 12వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సభలో భాగంగా సివిల్ సప్లై హమాలీలకు కూలి రేట్ల పెంపు ఈఎస్ఐ అమలు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించడం ముఠా కార్మికులకు హెల్పర్ బోర్డు ఏర్పాటు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం సివిల్ సప్లై హమాలీ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారు. దొనకొండ మండల కన్వీనర్ చిరుపల్లి అంజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణ పేరుతో తీసుకొచ్చిన లేబర్ కోర్సులో 21 11 2025 తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేసింది కార్మికుల ప్రయోజనాలకు ఈ లేబర్ కోట్స్ విగాదం కలిగించి పెట్టుబడిదారులు కాంట్రాక్టర్లకు లాభం సేకరుస్తాయి. రాష్ట్రంలో సివిల్ సప్లై హమాలీలకు గత 20 ఏళ్లకు పైగా ఈఎస్ఐ అమలు కాకుండా కోర్టులో కేసు వేసి ప్రభుత్వాలు అడ్డు పడుతున్నాయి ప్రమాదాల గురైన హమాలీ లను ఆదుకోవడమే లేదు. జట్టు కార్మికులకు డిమాండ్ల పరిష్కారం కోసం 2026 ఫిబ్రవరి 12 తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో సివిల్ సప్లై హమాలీ కార్మికులు కూడా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కుందుర్తి చిన్న నరసింహులు ముఠా కార్మికులు పోరుమామిళ్ల వెంకటేశ్వర్లు పోరు మామిళ్ళ కోటేశ్వరరావు గుడిమెట్ల ఆదం కటికల రాజయ్య మువ్వ వెంకటరాజు పుణ్యబోయిన పెద్ద గురవయ్య సుంకేసుల గాలయ్య రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి సత్య కుమార్‌ను కలసిన డాక్టర్ గీత





**పొదిలి, పెన్ పవర్, జనవరి 29**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను రాష్ట్ర ఆరోగ్య సలహా సంఘం సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత కలిశారు. గురువారం నాడు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒంగోలుకు విచ్చేసిన సందర్భంగా డాక్టర్ గీత మంత్రి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలు విషయాలను ఆమె మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. అలాగే రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ను కూడా డాక్టర్ గీత కలుసుకొని, పార్టీకి చెందిన పలు విషయాలను ఆయనతో మాట్లాడారు.

# చెవిరెడ్డికి బెయిల్ మంజూరు పై హర్షం



**మార్కాపురం ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 29**

అక్రమ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టు అయిన వైసిపి కీలక నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జైలు నుండి విడుదలపై వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులను, కార్యకర్తలను కూటమి నేతలు ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని సూచించారు. ఇటువంటి సంస్కృతిని విడనాడాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అభిలాషించారు.ఏ తప్పు చేయని,పార్టీలో కీలకంగా ఉన్న చెవిరెడ్డి లాంటి వారిని ఇటువంటి కేసులు బనాయించడం వల్ల వారికి ప్రజా మద్దతు పెరగడమే తప్ప తగ్గదని పేర్కొన్నారు.

# కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త - జిల్లా కలెక్టర్





**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ జనవరి 29**

ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త ద్వారా ప్రతి కుటుంబంలో ఒకరు పారిశ్రామికవేత్త గా ఎదగడానికి కార్యాచరణ రూపొందించాల్సిందిగా పిడి డిఆర్డిఏ పిడి మెప్మా పిడి ఏపీఎంఐపి మున్సిపల్ కమిషనర్ల ను ఆదేశించారు. డిఐఈపిసి ఛైర్మన్.. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన డిఐఈపిసి సమావేశంలో జిల్లాలో పరిశ్రమలకు చెందిన వివిధ రకాల రాయితీలకు సంబంధించిన 171 క్లెయిమ్ లకు గాను 14.34 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసిన దరఖాస్తులను ఎస్ఎల్ఏ సమయం వరకు వేచి ఉండకుండా త్వరితగతిన మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. రాంప్ పథకం ద్వారా 9 రకాల విభాగాలలో జిల్లాలో అన్నీ నియోజక వర్గాలలో కార్యక్రమాలను నిర్వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్ జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు చేసిన దరఖాస్తులను బ్యాంకు లకు త్వరితగతిన పంపవలసిందిగా జిల్లా పరిశ్రమల అధికారి ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాల్లో జరుగుమిల్లి మండలంలో ఏర్పాటు చేయబోయే ప్రైవేటు పార్కులు ఏర్పాటు గురించి చర్చించారు. స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు నిర్దేశించిన పది సూత్రాలలో ఒకటైన ప్రాడక్ట్ పర్ఫెక్షన్ క్రింద ప్రకాశం జిల్లాలో ఎక్కువగా ఉన్న గ్రానైట్ పరిశ్రమ గురించి గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించి, గ్రానైట్ పారిశ్రామిక వేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను మీద నివేదికను ప్రభుత్వానికి పంపించమని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గత సంవత్సరం14- 15, నవంబర్ 2025 లలో విశాఖపట్నంలో జరిగిన పార్టనర్ షిప్ సమ్మిట్ లో ప్రకాశం ఢ మార్కాపురం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి రాష్ట్రం ప్రభుత్వం తో ఎంవోయూ లు చేసుకున్న పారిశ్రామికవేత్తలతో తరచుగా మాట్లాడుతూ , ఆయా పరిశ్రమలకు సంబంధించిన సమస్యలను వెంటనే కలెక్టర్ కి తెలియపరచమనీ జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు ను ఆదేశించారు. మద్దిపాడు మండలంలోని గుండ్లపల్లి గ్రోత్ సెంటర్ లో పని చేసే కార్మికుల కోసం బస్ షెల్టర్ ను నిర్మించమని, గ్రోత్ సెంటర్ లో రోడ్లు , వీధి దీపాలు, సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోమని జోనల్ మేనేజర్ , ఏపీ ఐఐసి వారిని ఆదేశించారు.

## ఏపిపి గా కె.విజయలక్ష్మి నియామకం

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జనవరి 29**



ఆరోవ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి) గా కరణం విజయలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జి. విజయ్ కుమార్ నుండి ఆమెకు గురువారం అధికారికంగా ఉత్తర్వులు అందాయి. ఈ పదవిలో మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారు. విజయలక్ష్మి 2007 వ సంవత్సరంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా ఎంపికయ్యారు. అయితే అనివార్య కారణాల వల్ల జడ్జి గా బాధ్యతలు చేపట్టలేదు. మార్కాపురం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. శతాబ్ద కాలం చరిత్ర కలిగిన మార్కాపురం కోర్టులో ఒక మహిళ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి) గా ప్రప్రథమంగా నియమితులు కావడం విశేషం. ఈమె భర్త కె. శ్రీనివాస చౌదరి సీనియర్ న్యాయవాదిగాను, గతంలో బార్ అసోసియేషన్ కు అధ్యక్షులుగాను బాధ్యతలు నిర్వర్తించారు. దీంతో వీరిద్దరూ ఈ ప్రాంత ప్రజలకు బాగా సుపరిచితులు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ తనకు ఏపిపి రావడానికి సహకరించిన గౌరవ న్యాయమూర్తులకు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఏపిపి గా నియమితులైన విజయ లక్ష్మిని పలువురు న్యాయ వాదులు కలసి అభినందనలు తెలిపారు.

## చెవిరెడ్డికి బెయిల్ సంబరాల్లో వైకాపా శ్రేణులు



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి29**

గిద్దలూరు పట్టణం లోని వైఎస్సార్సీ పార్టీ కార్యాలయం నందు ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి అక్రమ కేసులో అరెస్ట్ అయి 226 రోజులనుండి రిమాండ్ లో ఉండి కోర్టు ద్వారా గురువారం బెయిల్ పొందిన సందర్భంగా బాణా సంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచిన గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సిపి శ్రేణులు ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల ఎంపిపి కడప లక్ష్మి వంశీధర్ రెడ్డి ,పార్టీ కన్వీనర్లు మానం బాలి రెడ్డి , బత్తేమ్ ఓబుల్ రావు ,ఎంపిటిసి పిడుగు శ్రీనివాస రెడ్డి , కౌన్సిలర్లు పోలేపల్లి శివ , బొప్పూరి మత్తయ్య , జిల్లా,నియోజకవర్గ పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి వికేఎస్పీ పట్టణ అధ్యక్షుడిగా రాచపూటి ప్రమాణ స్వీకారం

**- ఘనంగా వాసవి క్లబ్స్ ప్రమాణ స్వీకార మహోత్సవాలు**

**కనిగిరి, పెన్ పవర్ జనవరి29**

కనిగిరి పట్టణ వాసవి వీకేఎస్పీ పట్టణ అధ్యక్షుడిగా ఆర్యవైశ్య ప్రముఖులు రాచపూటి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన వాసవి వికేఎస్పి, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి వాసవి క్లబ్ గవర్నర్ సూరే సురేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూరే సురేంద్ర మాట్లాడుతూ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి వికెఎస్పి క్లబ్ సభ్యులు సేవా కార్యక్రమాలలో రాణించాలని ఆయన అన్నారు. వాసవి వికెఎస్పి కార్యదర్శిగా చెన్నా మోహన్, కోశాధికారిగా కొలిపాకుల కిరణ్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలిగా దేవకి సత్యవతి, కార్యదర్శి కందుకూరి మహాలక్ష్మి, కోశాధికారిగా అయిత నాగమణి , వాసవి క్లబ్ అధ్యక్షులుగా వాసవి క్లబ్ అధ్యక్షుడు యశ్వంత్, కార్యదర్శిగా చెన్న కేశవ , కోశాధికారి అఖిల్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో వెలుగూరి చంద్ర, రాచర్ల నరేష్, బచ్చు వెంగళరావు గుప్తా, చక్కా బసవేశ్వరరావు, వెలుగూరి భాగ్యలక్ష్మి, కనుమర్లపూడి లక్ష్మీ మోహన్, మునగా ఉమా తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



# స్త్రీ నిధి రుణబకాయలు చెల్లించవలసిన బాధ్యత రుణగ్రస్తులదే

**స్త్రీ నిధి రుణబకాయలు చెల్లించండి -కోటి రూపాయల వరకు రుణాలు పొందండి.**

**కొమరోలు మండలంలో 57 లక్షల రూపాయల మేర బకాయిలు -దుర్వినియోగమైన 50 లక్షల రూపాయల స్త్రీ నిధి రుణ చెల్లింపులు.**

**అవినీతికి పాల్పడిన సిసి, వివోఏ లపై క్రిమినల్ కేసులు పెట్టండి -ఒంగోలు శ్రీనిధి ఏజీఎం ఎం ఉదయకుమార్.**

**కొమరోలు పెన్ పవర్ జనవరి 29**



స్త్రీని ద్వారా రుణాలు పొందిన గ్రామ సంఘాల సభ్యులు, తిరిగి రుణాలు చెల్లించవలసిన బాధ్యత వారిపైనే ఉన్నదని ఒంగోలు కార్యాలయం ఏజీఎం ఎం ఉదయకుమార్ పేర్కొన్నారు . గురువారం కొమరోలు లోని వెలుగు కార్యాలయం లో నిర్వహించిన సమావేశం అనంతరం పెన్ పవర్ ప్రతినిధితో ఏజీఎం ఉదయకుమార్ మాట్లాడుతూ ,కొమరోలు మండలంలో గత నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన స్త్రీ నిధి రుణాల చెల్లింపులో 43 లక్షల రూపాయల మేర దుర్వినియోగం జరిగిందని ఆయన తెలిపారు .కొమరోలు మండలంలోని 17 గ్రామ సంఘాల పరిధిలో స్త్రీ నిధి రుణాల చెల్లింపులు 57 లక్షల రూపాయల మేర నిలిచిపోయాయని ,దీనితో కొమరోలు మండలానికి స్త్రీనిధి రుణాలు మంజూరు చేయటం ఇబ్బందికరంగా మారిందని ఆయన తెలిపారు.కొమరోలు మండలంలోని రాజుపాలెం క్లస్టర్ పరిధిలో ద్వారక చర్ల కు చెందిన జనార్ధన స్వామి గ్రామ సంఘం, రాజుపాలెం చెందిన రామ్ రహీం గ్రామ సంఘం ,నల్లగుంట్లకు చెందిన చైతన్య గ్రామ సంఘం ,నరసింహుని పల్లెకు చెందిన మహాలక్ష్మి గ్రామ సంఘం ,ఎర్రం శెట్టివాని పల్లెకు చెందిన సంయుక్త గ్రామ సంఘం, బాదినేని పల్లెకు చెందిన ఏపీ ఆర్ ఎల్ పి గ్రామ సంఘం ,ఎడమ కళ్ళు కు చెందిన ఎడమకల్లు గ్రామ సంఘం మొత్తం ఏడు సంఘాల పరిధిలో 43 లక్షల రూపాయల మేర స్త్రీ నిధి రుణబకాయిలు ఉన్నాయని ఆయన తెలిపారు .గతంలో రాజుపాలెం సీసీగా పనిచేసిన రవికుమార్ కొందరు వివోఏలతో కలసి 43 లక్షల రూపాయల మేర పొదుపు సంఘాల నుంచి వసూలు చేసి ఆ నిధులను స్త్రీనిధికి జమ చేయకుండా స్వాహా చేశారని ఆయన తెలిపారు.వాటితోపాటు రెడ్డి చర్ల కు చెందిన రెడ్డి చర్ల గ్రామ సంఘం ,సూరవారిపల్లె కు చెందిన సాయిబాబా గ్రామ సంఘం ఆరు లక్షల రూపాయల మేర రుణబకాయలు చెల్లించవలసి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.కొమరోలు మండలంలో స్త్రీ నిధి రుణ బకాయిలు మొత్తము 57 లక్షలు ఉండగా వాటిల్లో రాజుపాలెం క్లస్టర్ పరిధిలో 43 లక్షలు ,రెడ్డి చర్ల సూరవారి పల్లె పరిధిలో ఆరు లక్షలు రుణ బకాయిలు ఉన్నాయని తెలిపారు. మండలం మొత్తంలో 57 లక్షల రూపాయల రుణబకాయలు ఉండగా వాటిల్లో 50 లక్షల మేర అవినీతి జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాజుపాలెం క్లస్టర్ పరిధిలోని కొన్ని గ్రామ సంఘాలలోని సభ్యులు తాము తీసుకున్న స్త్రీ నిధి రుణాలకు సంబంధించి దశలవారీగా చెల్లింపులు చేశారని ,అయితే ఆ డబ్బును సభ్యులు నేరుగా శ్రీనిధి అకౌంట్ కు జమ చేయలేదని ,అప్పటి సీసీ రవికుమార్, మరి కొంతమంది వివోఏలు సభ్యులను తప్పుదారి పట్టించి సభ్యుల నుంచి డబ్బులు వసూలు చేసి అనేక మార్గాలలో స్వాహా చేశారని, దీనితో స్త్రీ నిధి రుణాలు తీసుకున్న వారందరూ ఇప్పటికీ రుణగ్రస్తులుగానే మిగిలిపోయి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రుణ బకాయిలు స్వాహా చేసిన సీసీని గత మూడేళ్ల క్రితం సస్పెండ్ చేశారని, అయితే ఆయన తన ద్వారా జరిగిన అవినీతి అక్రమాలను సవరించుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా 50 శాతం జీతంతో తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నాడని ఆయన వివరించారు. స్త్రీ నిధి రుణాలు పొందిన సభ్యులు తాము విడుదలవారీగా వివోఏలకు, సిసికి డబ్బు చెల్లించామని, అందుకు సంబంధించి తమ వద్ద రసీదులు ఉన్నాయని అంటూ నిర్లక్ష్యంగా ఉన్నారని, అయితే వారి చెల్లించవలసిన రుణబకాయిలు ఏడాది ఏడాదికి పెరిగిపోతున్నాయనే వాస్తవాన్ని వారు గుర్తించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఎప్పటికైనా స్త్రీ నిధి ద్వారా రుణాలు పొందిన రుణగస్తులు మాత్రమే తిరిగి రుణబకాయలు చెల్లించవలసి ఉంటుందని, అందువల్ల రుణాలు పొందిన సభ్యులు తమను మోసం చేసి తమ డబ్బులు స్వాహా చేసిన వివోఏలపై ,సిసి పై క్రిమినల్ కేసులు పెట్టేందుకు పోలీసులకు ఫిర్యాదులు చేయాలని ఆయన సూచించారు. నమోదైన క్రిమినల్ కేసుల ఎఫ్ఐఆర్ కాపీని పోలీసుల నుంచి పొంది తమకు అందజేయాలని ఆ మేరకు తాము అవినీతికి పాల్పడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోగలమని ఆయన వివరించారు. స్త్రీ నిధి ద్వారా రుణాలు పొందిన సభ్యులు సకాలంలో తిరిగి చెల్లించగలిగితే అలాంటి గ్రామ సంఘాలకు 92 పైసలు వడ్డీతో కోటి రూపాయల వరకు కొత్త రుణాలు మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ఏ గ్రేడ్ గ్రామ సంఘాలకు కోటి రూపాయలు, బి గ్రేడ్ కు 90 లక్షలు ,సీ గ్రేడ్ కు 80 లక్షలు, డి గ్రేడ్ కు 70 లక్షలు మంజూరు చేస్తారని ఆయన వివరించారు .గతంలో 20 లక్షల రూపాయల మేర రుణబకాయలు ఉన్న మండలాలకు స్త్రీ నిధి ద్వారా రుణాల మంజూరు నిలిపి వేసే వారిని ,అయితే ఆ మొత్తాన్ని ప్రస్తుతం 20 లక్షల నుంచి 35 లక్షల వరకు పెంచారని ,అయినప్పటికీ కొమరోలు మండలంలో 57 లక్షల రూపాయల మేర రుణబకాయలు ఉన్నందువల్ల అవి పూర్తిగా చెల్లించేంతవరకు కొత్త రుణాలు మంజూరు కావని ఆయన పేర్కొన్నారు. 17 గ్రామ సంఘాలు తాము చెల్లించవలసిన రుణబకాయిలు చెల్లించకపోవడంతో మండలంలోని మిగిలిన గ్రామ సంఘాలకు కూడా స్త్రీ నిధి రుణాల మంజూరు నిలిచిపోయిందని, అందువల్ల వివో ఏలు ,సీసీలు స్త్రీ నిధి రుణబకాయుల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఫిబ్రవరి మొదటి వారంలోపు 57 లక్ష రూపాయల రుణబకాయిలు చెల్లింపులకు చర్యలు తీసుకోగలిగితే వెంటనే కొమరోలు మండలానికి ఐదు కోట్ల నుంచి పది కోట్ల రూపాయల వరకు కొత్త రుణాలు మంజూరు చేస్తామని ఆయన వివరించారు . అనంతరం వివోఏల సమావేశంలో ఏజీఎం ఉదయకుమార్ వారికి స్త్రీ నిధుల మంజూరు, సకాలంలో చెల్లింపులు, తదితర వాటిపై దిశ నిర్దేశం చేస్తూ అవగాహన కల్పించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు ఏపిఎం విద్యాసాగర్, గిద్దలూరు శ్రీనిధి కార్యాలయం మేనేజర్ రాజేశ్వరి.,గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటసుబ్బమ్మ ,కమ్యూనిటీ కోఆర్డినేటర్లు వై మోజెస్, జక్కుల స్వప్న, అకౌంటెంట్ సౌమ్య, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.


# భక్తుల మనోభావాలతో ఆటలా: కందుల నారాయణరెడ్డి

## లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమం



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జ్ ఎన్పవర్ జనవరి 29**

గత వైసిపి ప్రభుత్వం తిరుమల స్వామివారి లడ్డులో రసాయనాలు వాడి భక్తుల మనోభావాలతో ఆటలాడిందని నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కస్టర్ రీఛార్జ్ ఇంచార్జ్ కందుల నారాయణరెడ్డి మండిపడ్డారు. గురువారం హిందువులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డు తయారీలో రసాయనాలు వాడిన దానికి నిరసనగా ఎన్డీఏ కుటమి నాయకులు, హిందూ సంఘాలు కలసి స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయశీ సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో హిందువులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డులో తిరుమలలో 20 లక్షల కిలోల కల్తీ రసాయనాలతో 50 కోట్ల లడ్డూలు తయారుచేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడేరని అన్నారు. తిరుమల స్వామివారి లడ్డు ఇంట్లో ఉంటే ఇళ్లంతా ఘుమఘుమలాడే వాసన వచ్చేదని ఆయన గుర్తు చేశారు. అంతటి పవిత్రత, విశిష్టత ఉన్న లడ్డూలో రసాయనాలు వాడడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ డిసెంబర్ 29**

మండల కేంద్రం లోని స్థానిక లక్ష్మీ నరసింహ ఆలయంలో శివపార్వతుల కళ్యాణం గురువారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణం స్థానిక శివ స్వాములు మరియు స్థానిక ప్రజలచే గురువారం నిర్వహించగా ఈ కళ్యాణ కార్యక్రమమును ఉభయ దాతలు చీరెళ్ళ సుబ్రహ్మణ్యం దంపతులతో పురోహితుడు బిదరే రామకృష్ణ శర్మ అత్యంత వైభవంగా నిర్వహించి పూజాధి కార్యక్రమాలను చేయడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పట్టణంలోని ప్రజలు మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొని కళ్యాణాన్ని ఆద్యంతం తిలకించడం జరిగింది. స్థానిక శివమాల భక్తులు ఈ కార్యక్రమములో స్వచ్ఛందంగా పాల్గొని సేవా కార్యక్రమములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భక్తులు భారీగా పాల్గొని కళ్యాణములో తమ భక్తిశ్రద్ధలను చాటుకొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కలసిన షేక్ ఖాసిం



**పొదిలి, పెన్ పవర్, జనవరి 29**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ విభాగపు అధ్యక్షులు షేక్ ఖాసిం కలిశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ గురువారం నాడు ఒంగోలుకు విచ్చేసిన సందర్భంగా ఖాసిం మర్యాదపూర్వకంగా ఆయనను కలుసుకున్నారు.

## ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో పచ్చని చెట్లపై గొడ్డలివేటు



**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 29**

మండల కేంద్రమైన గుడ్లూరు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఎంతోకాలం నాటి పచ్చని చెట్లపై గొడ్డలివేటు పడింది. ఎప్పుడో కొన్ని ఏళ్ళ క్రిందట నాటిన చెట్లు కావడం, ఎంతో ఎత్తుకు పెరిగి పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు, వాహనాలకు ఇవి నీడనిస్తున్నాయి. ముఖ్యంగా ఈ చెట్లు వేసవికాలంలో సామాన్య ప్రజలతో పాటు, కార్యాలయాల అధికారులకు, సిబ్బందికి మరియు వారి వాహనాలకు కూడా ఎండవేడి నుండి రక్షన ఇస్తుంటాయి. ఎంతో మందికి నీడను ఇస్తున్న చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు చర్చించుకుంటున్నారు. పెద్ద పెద్ద వృక్షాలు ఒక్కసారిగా నరికివేయడంతో పచ్చదనం తగ్గి, చెట్ల మొదల్లలో ఉన్న మొద్దులు మాత్రమే దర్శనమిస్తూ, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మానుష్యంగా మారినదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ ప్రభుత్వ కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో రెవిన్యూ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, వ్యవసాయ, స్త్రీ శిశు సంక్షేమ, గృహానిర్మాణశాఖ, ఉపాధిహామీ కార్యలయాలు ఉన్నాయి.

## గ్రూప్ 2లో డిప్యూటీతహసీల్దార్‌గా అర్హత పొందిన వేములపాటి

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 29**



గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజారు ప్రాంతంలో నివాసం ఉంటున్న వేములపాటి వెంకట్ సురేష్ గ్రూప్ 2 లో డిప్యూటీ తహసీల్దార్ గా అర్హత సాధించారు. తల్లిదండ్రుల కష్టం, దీవెనలు, నిర్విరామ కృషితో, తన స్వశక్తితో సాధించిన ఘనవిజయం. అని తెలిపారు. మధ్యతరగతి కుటుంబంలో తల్లితండ్రుల రెక్కల కష్టంతో, ఉపాధ్యాయులసూచనలతో, గ్రూప్ 2లో డిప్యూటీ తహసిల్దార్ గావిజయం సాధించి తన తల్లిదండ్రులకృషి,ఉపాధ్యాయుల సలహాలు సూచనల గొప్ప గుర్తింపు తెచ్చాయన్నారు.

## నేడు తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 6 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు పెన్ పవర్ జనవరి 29**



కొమరోలు మండలం తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 6 గ్రామాలకు ఈనెల 30వ తేదీ శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా అమలు జరుగుతున్న కొత్త లైన్ల ఏర్పాట్లలో భాగంగా ఈనెల 30వ తేదీ శుక్రవారం తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని దద్దవాడ ,నాగిరెడ్డిపల్లి, అలసందలపల్లి ,నారాయణ పల్లి ,గుండ్రెడ్డిపల్లి, వెంకటాం పల్లి గ్రామాలలో కొత్త లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఆ కారణంగా సదరు 6 గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని ఆయన తెలిపారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## ప్రధానమంత్రి బీమా సురక్ష యోజన చెక్కు పంపిణీ



**పెద్ద దోర్నాల, పెన్ పవర్ జనవరి 29**

స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల ప్రమాదంలో మరణించిన పెద్ద బొమ్మలాపురానికి చెందిన ఉప్పోత్తుల శ్రీను కుటుంబానికి భీమా చెక్కును బ్రాంచ్ మేనేజర్ ఏ తిరుమల శివ ప్రసాద్ గురువారంఅందజేశారు. వివరాలలోనికి వెళితే బొమ్మలాపురం గ్రామానికి చెందిన మృతుడు ఉప్పో త్తుల శ్రీను తమ బ్యాంకు బ్రాంచ్ నందు అకౌంట్ కలిగి ఉండి ఆ అకౌంట్ కు ప్రధానమంత్రి బీమా సురక్ష యోజన కలిగి ఉన్నాడని ఇటీవల ప్రాంతంలో ప్రమాదవశాత్తు మరణించడం జరిగిందని కనుక మృతునికి భీమ వర్తిస్తుంది కనుక వారి భార్య మంగమ్మ కు రెండు లక్షల రూపాయల విలువ గల భీమా పరిహారపు చెక్కును అందజేయడం జరిగిందని మేనేజర్ తెలిపారు. కనుక ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాలకు అనుసంధానముగా భీమా నందు నమోదు చేసుకొని ప్రభుత్వం కల్పించేటువంటి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే అనుకోని పరిస్థితులలో వారి కుటుంబాలకు ఈ భీమా పథకాలు ఆసరాగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ తిలకేశ్వర గౌడ్ సిబ్బంది రవికుమార్ వకులశ్రీ గోల్డ్ అప్రైజర్ జి శ్రీనివాసచారి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ను కలసిన ఆసిఫ్ ఖాన్



**మార్కాపురం ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 29**

తాడేపల్లి లోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షులు, మార్కాపురం నియోజకవర్గ ఆర్టిఐ వింగ్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ కలిసారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆసిఫ్ ఖాన్ ను అభినందించారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పోరాడాలని సూచించారు. అలాగే మార్కాపురం నియోజకవర్గంలో విద్యార్థులతో కలిసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించినట్లు వైయస్సార్ సిపి టౌన్ సోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ ఓ ప్రకటనలో తెలిపారు.

# గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు.

### అభ్యర్థుల ఇళ్లకు వెళ్లి అభినందనలు ,శుభాకాంక్షలు జరిపిన వైసీపీ నేతలు.

### మరెన్నో పదోన్నతులు పొంది కొమరోలు మండలానికి మంచి పేరు సాధించి పెట్టాలని ఆకాంక్ష.

**కొమరోలు పెన్ పవర్ జనవరి 29**

గ్రూప్ 2 పరీక్షలలో విజయం సాధించి ప్రభుత్వ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు మండల వైసీపీ నేతలు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు .గ్రూప్ 2 పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. వాటిల్లో కొమరోలు మండలానికి చెందిన ఐదు మంది అభ్యర్థులు విజయం సాధించి ప్రభుత్వ పోస్టులకు ఎంపికయ్యారు .వారిలో కొమరోలు పట్టణానికి చెందిన ప్రధానోపాధ్యాయులు పులిగోటి సుబ్బరాయుడు, రత్నమ్మ ల ఏకైక కుమార్తె పులిగోటి శ్రీవిద్య( ప్రస్తుతం కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు) డిప్యూటీ తాసిల్దార్ పోస్ట్ కు ఎంపికయ్యారు .కొమరోలు మండలం కిష్టం పల్లి గ్రామానికి చెందిన పోసిన భూపాల్ రెడ్డి కుమారుడు పోసిన రంగ ప్రసాద్ రెడ్డి గ్రూప్ 2 ఫలితాలు విజయం సాధించి ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో ఎస్సై పోస్టుకు ఎంపికయ్యారు. కొమరోలు నివాసం ఉంటున్న ఎలక్ట్రీషియన్ కూనపులి గంగి నాయుడు కుమారుడు గంగాధర్ గ్రూప్ 2 పరీక్షలలో ప్రతిభ కనబరచి ఏఎస్ఓ పోస్టుకు ఎంపికయ్యాడు.కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, కొమరోలు మండలం వైసీపీ సీనియర్ నాయకులు నాదెల్ల వెంగయ్య చౌదరి ,వైసిపి జిల్లా ప్రచార కమిటీ సమన్వయకర్త చెదుళ్ళ



వెంకటరమణారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి , కొమరోలు ఎంపీటీసీ సభ్యులు ఎస్ ఎం సుభాని , జిల్లా వైసిపి డాక్టర్ల కమిటీ సమన్వయకర్త గోల్కొండ అబ్దుల్ సుభాన్ , వైసిపి నాయకులు గోల్కొండ చాంద్ బాషా, వి. మోహన్ రెడ్డి, తదితర వైసీపీ నేతలు గురువారం పులిగోటి శ్రీవిద్య, పోసిన రాంప్రసాద్ రెడ్డి, కూనపులి గంగాధర్ ఇళ్లకు వెళ్లి వారికి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



గ్రూప్ 2 ఫలితాలలో విజయం సాధించి ప్రభుత్వ పోస్టులకు ఎంపికై కొమరోలు మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు, గుర్తింపు తెచ్చారని ,భవిష్యత్తులో మరెన్నో పదోన్నతులు పొంది కొమరోలు మండలానికి మరింత పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టాలని వారు ఆకాంక్షించారు .తమ ఇళ్లకు వచ్చి తమకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన వైసీపీ నేతలను అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# అనధికార ఇసుక యార్డులపై ఉక్కుపాదం

### – జిల్లా కలెక్టరు పి.రాజాబాబు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 29**

ఇసుక అక్రమ రవాణా, అనధికార యార్డులపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టరు పి.రాజాబాబు ఆదేశించారు. గురువారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లాలో స్టాక్ యార్డ లోని పరిస్థితి, వినియోగదారులకు ఇసుక రవాణా అవుతున్న తీరుపై కలెక్టర్ ఆరా తీశారు. ఐ.వి. ఆర్.ఎస్. ఫోన్ కాల్స్ ద్వారా ప్రభుత్వం సేకరించిన అభిప్రాయాలలో అసంతృప్తి వ్యక్తం కావటానికి గల కారణాలపై కలెక్టర్ చర్చించారు. ఇసుక అక్రమ రవాణా, బుకింగ్ లో అక్రమాలు అరికట్టేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూము ఏర్పాటు చేసి, ఈ విషయాలను ట్రాక్ చేయాలని అధికారులకు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాహనదారులపై భారీ జరిమానాలు విధించాలని ఆయన ఆదేశించారు. అనధికార యార్డులను ధ్వంసం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. ఇసుక విషయంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూల దృక్పథం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఇతర అధికారులు, యార్డు నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఒంగోలులోనే ట్రిబుల్ ఐటీ – కొనసాగుతున్న విద్యార్థుల నిరసనలు





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 29**

ఒంగోలులోనే ట్రిబుల్ ఐటీ ని కొనసాగించాలని విద్యార్థుల నిరసనలు గురువారం కూడా కొనసాగాయి. ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరానికి దగ్గరలో ఉన్న ట్రిబుల్ ఐటీ ని కొనసాగించాలని ట్రిబుల్ ఐటి విద్యార్థులు తరగతి గదులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎలాంటి సౌకర్యం లేని కనీసం మంచినీటి వసతి కూడా ఉండని కనిగిరి పరిసరాల్లో ట్రిబుల్ ఐటీ ని తరలించాలని పాలకుల నిర్ణయించడాన్ని విద్యార్థులు తప్పుపట్టారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం ఒంగోలుకు అతి దగ్గరలో ఉన్న ట్రిబుల్ ఐటీ ని ఎంచుకొని ఇక్కడ విద్య ను కొనసాగిస్తుంటే ప్రభుత్వం బలవంతంగా విద్యార్థులను, నాన్ టీచింగ్ స్టాఫ్ కు ఇబ్బందులకు గురి చేసేలా ఒంగోలు నుండి తరలించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని విద్యార్థులు కోరారు.

# అందరి సహకారంతో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### – జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ –బదిలీపై వెళ్తున్న జేసి కు అధికారులు ఘనంగా వీడ్కోలు






**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 29**

ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగ సహకారంతో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించగలిగానని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ అన్నారు. బదిలీపై వెళ్తున్న ఆయనకు బుధవారం ప్రకాశం భవనంలో అధికారులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు రెండేళ్లపాటు పనిచేసినట్లు చెప్పారు. వివిధ శాఖలకు సంబంధించి తాను తీసుకున్న నిర్ణయాలు, అధికారులతో ఉన్న పరిచయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించడంలో గోపాలకృష్ణ తనదైన ముద్ర వేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.వో. బి.చిన ఓబులేసు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, కనిగిరి, ఒంగోలు, మార్కాపురం ఆర్డీవోలు కేశవర్ధన్ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న, శివరామి రెడ్డి, పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వినియోగదారుల ఫోరం ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ దంపతులను అధికారులు ఘనంగా సత్కరించారు.

## పీ.ఎం. సూర్యఘర్ పై పురోగతి సాధించాలి

### – జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 29**

పీ.ఎం. సూర్యఘర్, పి.ఎం.కుసుమ్ పథకాలపై మరింత దృష్టి సారించి గణనీయమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవన్ నుంచి కలెక్టర్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజత పథకాలతో పాటు ఎం.ఎస్.ఎం.ఈ. పార్కులకు, ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన స్థలాల కేటాయింపు, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలపై ప్రజల్లో సానుకూల దృక్పథం, తదితర అంశాలపై జిల్లాల వారీగా విజయానంద్ సమీక్షించారు. అనంతరం ఆయా అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ చర్చించారు. సీఎం సూర్యఘర్, కుసుమ్ పథకాలతో పాటు ఐ.వి.ఆర్.ఎస్. ఫోన్ కాల్స్ ద్వారా ప్రభుత్వం చేస్తున్న సర్వేలో ప్రజల్లో సానుకూల దృక్పథం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సిపిఓ సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లు చేసే ఫేక్ కాల్స్, ఫేక్ పార్సిల్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### బ్యాంకు అధికారులమంటూ చేసే మోసపు, ఫేక్ కాల్స్ ను నమ్మవద్దు. వివరాలు తెలియజేయవద్దు.




**కొమరోలు పెన్ పవర్ జనవరి 29**

బ్యాంకు అధికారుల అంటూ సైబర్ నేరగాళ్లు చేసే ఫేక్ కాల్స్ ను నమ్మవద్దని అలాగే బహుమతి వచ్చిందంటూ పంపే పార్సిలను నమ్మవద్దని కొమరోలు ఎస్సై జే. నాగరాజు ప్రజలకు హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. తాము బ్యాంకు అధికారులమని అంటూ బ్యాంకుకు సంబంధించిన ఓటీపీ, అకౌంట్ నెంబర్, ఏటీఎం నెంబర్ ,ఫోన్ నెంబర్ తదితర వాటిని తెలియజేయాలని కోరుతుంటారని ఆయన చెప్పారు .అయితే బ్యాంక్ అధికారులు ఎప్పుడూ కూడా ఖాతాదారులకు ఫోన్లు చేసి వివరాలు అడగరనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి చాలామంది అకౌంట్లో నిల్వ ఉన్న డబ్బును పోగొట్టుకుంటున్నారని, అందువల్ల ఎవరు కూడా అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ ను రిసీవ్ చేయవద్దని ,వారికి ఎలాంటి వివరాలు తెలియజేయవద్దని ఎస్ఐ సూచించారు. ముఖ్యంగా అమాయక మహిళలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని అందువల్ల మహిళలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. అలాంటి సంఘటనలు ఎదురైన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు .ఇక మీ ఫోన్ నెంబరు ,ఎటిఎం నెంబర్ ఆధారంగా తీసిన డ్రాలో మీరు బహుమతిని గెలుచుకున్నారని ,సదరు బహుమతిని మీకు పంపిస్తున్నామని సదరు బహుమతి పార్సిల్ను మీరు నగదు చెల్లించి పొందాలని అంటూ ఫోన్లు చేయడమే కాకుండా ,పార్సిల్ కూడా పంపిస్తుంటారని ,చివరకు ఆ పార్సిల్ లో చిత్తు కాగితాలు తప్ప ఏమీ ఉండవని, అందువల్ల ప్రజలు అపరిచిత వ్యక్తులు పంపే పార్సిల్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలను హెచ్చరించారు. ఆ సందర్భంగా గ్రామాలలో పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఫిబ్రవరి 14 లోగా వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

**జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకటేశ్వరరావు ఆదేశం -విధుల్లో నిర్లక్ష్యంపై డిప్యూటీ ఎంపీడీవోకు షోకాజ్ నోటీసు**







**అద్దంకి ఆర్సి ఇంచార్జి, పెన్ పవర్, జనవరి 29:**

గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్లను ముమ్మరం చేసి, ఫిబ్రవరి 14వ తేదీ నాటికి నిర్దేశించిన వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ప్రకాశం జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) ఎం. వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కొరిశపాడు మండలంలో పర్యటించి, పి.గుడిపాడు ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం, పన్ను వసూళ్లపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలు ఇంటి పన్నును క్యూఆర్ కోడ్ ద్వారా సులభంగా చెల్లించేలా అవగాహన కల్పించాలని, ప్రధాన వీధుల్లో స్టిక్కర్లు అతికించి వసూళ్ల పురోగతిని వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

**పారిశుద్ధ్యంపై ప్రత్యేక నిఘా**

గ్రామాల్లో ఎక్కడా పశువుల పేడ దిబ్బలు, చెత్త కుప్పలు ఉండకూడదని, 'వన్ బిన్ – వన్ బ్యాగ్' విధానాన్ని పక్కాగా అమలు చేయాలని డీపీవో స్పష్టం చేశారు. పి.గుడిపాడు పర్యటనలో భాగంగా చెత్తా సంపద తయారీ కేంద్రం మూతపడి ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గాను డిప్యూటీ ఎంపీడీవోకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. తక్షణమే వర్మీ ప్రాసెసింగ్ ప్రారంభించి, పొడి చెత్త విక్రయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీకి జమ చేయాలని తెలిపారు. ప్రతి గురువారం సేల్స్ డే నిర్వహించి ఆ వివరాలను పి.ఆర్ వన్ యాప్లో నమోదు చేయాలని, హరిత రాయబారులకు వేతనాలు పెండింగ్ లేకుండా చెల్లించాలని పేర్కొన్నారు. తాగునీటి నాణ్యత విషయంలో రాజీ పడకుండా ప్రతి ఫీలింగ్ పాయింట్ వద్ద క్లోరినేషన్ చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేన్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్ జగన్‌ను కలిసిన దద్దాల



**పామూరు, పెన్ పవర్, జనవరి 29**

వైఎస్సార్సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మెహన్ రెడ్డి తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ కనిగిరి నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలు, మరియు గ్రామ కమిటీల నియామకాల గురించి పలు అంశాలపై జగన్ మోహన్ రెడ్డి తో చర్చించినట్లు తెలిపారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని జగన్ భరోసా ఇచ్చినట్లు దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

# ఇంటి పన్ను వసూళ్లలో వేగం పెంచాలి

**డీఎల్డీవో సువార్త ఆదేశం..**

**అద్దంకిలో 10 మండలాల అధికారులతో సమీక్ష**



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 29:**

అద్దంకి రెవిన్యూ డివిజన్ పరిధిలోని పది మండలాల్లో ఇంటి పన్ను వసూళ్లను ముమ్మరం చేయాలని డివిజనల్ లెవల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డీఎల్డీవో) సువార్త అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం అద్దంకి మండల పరిషత్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని డిప్యూటీ ఎంపీడీవోలు, మండల జీఎస్డబ్ల్యూఎస్ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పన్ను వసూళ్లలో వెనుకబడిన మండలాల అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ సర్వేలపై శ్రద్ధ వహించాలి**

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, శానిటేషన్ ఐవీఆర్ఎస్ కాల్స్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని డీఎల్డీవో సూచించారు. వీటితో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూఎస్ఎఫ్, అక్షరాంధ్ర వంటి సర్వేలను క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించాలని, ఎక్కడా జాప్యం జరగకుండా శ్రద్ధ వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అద్దంకి ఎంపీడీవో బి. వరూధినితో పాటు డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ రక్షణ కవచంగా మారి ప్రాణాలను కాపాడుతుంది

**ద్విచక్ర వాహనం డ్రైవింగ్ చేసే వ్యక్తితో పాటు మిగతా కూర్చున్న వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.**

**హెల్మెట్ ధరించకుండా పోలీసులు నిబంధనలు పాటించకుండా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవు.**

**రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 29**

హెల్మెట్ రక్షణ కవచంగా మారి రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కాపాడుతుందని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు పేర్కొన్నారు. గురువారం కడప- అమరావతి జాతీయ రహదారిపై వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఆ సందర్భంగా ఆయన ఆ రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను, హెల్మెట్ ధరించని యెడల జరిగే ప్రాణనష్టాలు, అంగవైకల్యాల గురించి వివరించారు. ద్విచక్ర వాహనం డ్రైవింగ్ చేసే వ్యక్తితో పాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వలన సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవచ్చని తెలిపారు. హెల్మెట్లు ధరించకుండా వాహనాలు నడిపే వారు అనేక సందర్భాలలో రోడ్డు ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారని, అంగవైకల్ని పొందిన వారు కూడా చాలామంది ఉన్నారని ఆయన వివరించారు. అందువల్ల ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, మైనర్ బాల బాలికలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం నేరమవుతుందని ఆయన వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపే మైనర్లపై, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడమే కాకుండా ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి కోర్టుకు సమర్పిస్తామని ఆయన హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా పోలీసు వారి సూచనలు సలహాలను ,రోడ్డు నిబంధనలను పాటించాలని, అందుకు వ్యతిరేకంగా నిర్లక్ష్యంగా వ్యవహరించే వాహనదారులు పై జరిమానాలు జరిమానాలు ఆయన హెచ్చరించారు.

# వెంచర్లు వేసే రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పని సరిగా మున్సిపాలిటీ అనుమతులు పొందాలి

**అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తే కఠిన చర్యలు**

**మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు**



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 29**

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో వెంచర్లు వేసే రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పనిసరిగా మున్సిపాలిటిలో ఎల్పీ నెంబర్ అనుమతులు తీసుకున్న తరువాతే ప్లాట్లను అమ్ముకోవాలని కమీషనర్ ఈ వి రామణ బాబు రియల్ ఏస్టేట్ వ్యాపారులకు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొందరు వ్యాపారులు మున్సిపల్ కార్యాలయంలో ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేసి ప్లాట్లు అమ్ముకుని చేతులు దులుపుకుంటున్నారని, కానీ ప్లాట్ కొన్న వారు పలు ఇబ్బందులు పడుతున్నారని , తెలిపారు.మున్సిపాలిటీ ఎల్పీ నెంబర్ పొందిన వెంచర్లు వేస్తేనే మున్సిపాలిటీ విద్యుత్ , రోడ్స్ మంచి నీటి సౌకార్యం కల్పిస్తామన్నారు . వెంచర్లు కూడా నియమ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. ఇందులో కమ్యూనిటి హాల్, పార్కు, దేవాలయం, 30 అడుగుల రోడ్స్ కు స్థలం కచ్చితంగా కేటాయించి వెంచర్లు వేయాలన్నారు. వెంచర్లు వేసిన వ్యాపారులు ముందుగా దరఖాస్తు చేసుకున్న తాము , ప్లానింగ్ అధికారులు పరిశీలించి అనుమతులను మంజూరు చేస్తామన్నారు, 3 ఎకరాల విస్తీర్ణం వరకు మున్సిపాలిటీ పరిధిలోనే అనుమతులు పొందవచ్చు నన్నారు.

# ఒంగోలు నాటకోత్సవాల్లో రావినూతల విద్యార్థుల ప్రతిభ

## పాఠశాలలో విద్యార్థులకు, కళాకారులకు ఘన సన్మానం





**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 29:**

ఒంగోలులో జరుగుతున్న ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకోత్సవాల్లో కోరిశపాడు మండలం, రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. బుధవారం సాయంత్రం విద్యార్థులు ప్రదర్శించిన 'మానవుడే భస్మాసురుడు' నాటిక పలువురి ప్రశంసలను అందుకుంది. ఈ నేపథ్యంలో గురువారం పాఠశాల ఆవరణలో విజేతలకు అభినందన సభ నిర్వహించారు. వనరుల విధ్వంసానికి తానే కారణమవుతూ, మానవుడు తనకు తానే ఎలా నష్టం కలిగించుకుంటున్నాడనే ఇతివృత్తంతో సాగిన ఈ నాటిక, ప్రేక్షకుల చేత ఆలోచింపజేసిందని వక్తలు కొనియాడారు. విద్యార్థుల అద్భుతమైన అభినయం, ఆలోచింపజేసే సంభాషణలు, హృదయాన్ని కరిగించే దృశ్యాలు మరియు ఆకట్టుకునే సంగీతం నాటికను విజయవంతం చేశాయని పేర్కొన్నారు.

**కళాకారులకు ఘన సత్కారం**

విద్యార్థులకు నాటికలో శిక్షణ ఇచ్చిన పాఠశాల సాంస్కృతిక విభాగం కన్వీనర్ దశరథ్ను, నేపథ్య గానం చేసిన ప్రజానాట్యమండలి కళాకారుడు రాజా రమేష్ను, కోరస్ అందించిన ఆంజనేయులు, ఝాన్సీలను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. అలాగే నాటిక రచయితలు రౌతు. వాసుదేవరావు, అట్టాడ అప్పలనాయుడు, దర్శకులు శాంతారాం, దేవీలను వక్తలు అభినందించారు. అనంతరం విద్యార్థులు అభినందన పత్రాలను అందుకుంటున్న దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బుజ్జి, ఎక్స్ అఫీషియో సభ్యులు మోపర్తి. లక్ష్మీనారాయణ, మోపర్తి సింగయ్య, చాట్ల. రవీంద్ర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు అభినందన పత్రాలను అందుకుంటున్న దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 29**

విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంట వరకు సౌత్ బైపాస్ రోడ్డు, సుజాతనగర్, సుబ్బయ్య కాలనీ , ముంగమూరు రోడ్డు జంక్షన్, 220కె వి విద్యుత్ ఉపకేంద్రం,నేషనల్ టెస్టింగ్ సెంటర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలదని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# 1న పొదలకుంటపల్లెలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**గిద్దలూరు, పెన్ పవర్ జనవరి 29**

గిద్దలూరు పట్టణములోని గాయత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలంలోని పొదలకుంట పల్లె గ్రామంలో ఫిబ్రవరి1వతేది ఆదివారం ఉదయం9గంటల నుంచి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరంలో కీళ్ళనొప్పులు, నడుం నొప్పి, బిపి, షుగర్, నరాల బలహీనత,వెన్నుపూస, థైరాయిడ్ సమస్యలు మొదలైన వ్యాధులకు వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు. థైరాయిడ్ పరీక్ష కేవలం 199 రూపాయలకే చేస్తారు.

# చెవిరెడ్డిని కలిసిన దద్దాల.



**పామూరు, పెన్ పవర్, జనవరి 29.**

అక్రమ మద్యం కేసులో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 226 రోజుల అనంతరం బెయిల్పై గురువారం విడుదలయ్యారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ విజయవాడ జైలు వద్ద ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షపూరితంగా లిక్కర్ కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఇరికించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, జోగి రమేష్, వైసీపీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 29**

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, పదివేల జరిమానా విధిస్తూ ఒంగోలు పోక్సో కోర్టు గురువారం తీర్పునిచ్చింది. సింగరాయకొండ మండలంకు చెందిన హరి అనే వ్యక్తి, ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరుపై వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు 2019 జనవరి 14న కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరు పరచగా పోక్సో న్యాయమూర్తి కె.శైలజ శిక్ష ఖరారు చేశారు. విక్టిమ్ బాలిక కి మూడు లక్షల రూపాయలు కాంపన్సేషన్ ను ప్రకటించారు. ఈ కేసులో ముద్దాయి కి శిక్ష పడటం లో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, పోలీసు అధికారులను, కోర్టు లైజన్ ఏఎస్ఐ ఈ.వి.స్వామి, కానిస్టేబుల్ రంగారావు లను ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు.

# బిల్లల మెట్ట కాలనీలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో వైద్య శిబిరం



**భీమిలి సిటిజెన్ టైమ్స్ జనవరి 29**

స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో బిల్లల మెట్ట కాలనీలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఈరోజు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేఖ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సేవలను డాక్టర్ బాలకృష్ణ (శస్త్ర చికిత్స నిపుణుడు, నియో విజన్) అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్--1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి. ప్రవీణతో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న



**గొలుగొండ, సిటిజన్ టైమ్స్, జనవరి 29:**

మండలంలో స్వచ్ఛతకు ప్రోత్సాహం ఇవ్వడానికి స్వచ్ఛ రథాన్ని గౌరవ స్పీకర్ అయ్యన్న గురువారం ఏ ఎల్ పురం గ్రామంలో కాలేజ్ గ్రౌండ్లో ప్రారంభించారు ఈ రథం ఫిబ్రవరి 1, 2026 నుండి మండలంలోని ప్రతి పంచాయతీని సందర్శించ నుంది దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూల్ను త్వరలో ప్రకటిస్తామని అధికారులు తెలిపారు గ్రామాల్లో మహిళలు తమ ఇళ్లలో వాడిన ప్లాస్టిక్, పేపర్లు, ఇనుము వంటి పొడి చెత్తను స్వచ్ఛ రథానికి అందజేస్తే, బదులుగా గృహోపకరణాలు అందజేస్తామని తెలిపారు మండలాన్ని చెత్త రహితంగా మార్చడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఎంపీడీఓ శ్రీనివాస్ పేర్కొంటూ ప్రజలందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎంపీపీ గజ్జెల మణికుమారి, సర్పంచ్ సుజాత,తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు చిటికెలు వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్2 పరీక్ష ఫలితాలలో మెరిసిన కొమరోలు మండల అభ్యర్థులు

## పలు రకాల గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు -అభ్యర్థుల కుటుంబాలలో వెల్లివిరుస్తున్న ఆనందోత్సవాలు.

## వివిధ వర్గాల నుంచి అభినందనలు, శుభాకాంక్షలు అందుకుంటున్న అభ్యర్థులు.









**కొమరోలు పెన్ పవర్ జనవరి 29**

గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో కొమరోలు మండలానికి చెందిన ఐదు మంది అభ్యర్థులు విజయం సాధించి పలు రకాల గ్రూప్ 2 పోస్టులకు ఎంపికయ్యారు.దీనితో అభ్యర్థుల కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లి విరుస్తున్నాయి .గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో కొమరోలు మండలానికి చెందిన ఐదు మంది అభ్యర్థులు వివిధ రకాల పోస్టులకు ఎంపికైనట్లుగా అధికారులు ప్రకటించారు. కొమరోలు పట్టణానికి చెందిన ప్రధానోపాధ్యాయులు పులిగోటి సుబ్బరాయుడు, రత్నమ్మల ఏకైక కుమార్తె పులిగోటి శ్రీవిద్య గ్రూప్ టూ పరీక్షలలో విజయం సాధించి డిప్యూటీ తాసిల్దార్ పోస్టుకు ఎంపికయ్యారు. కొమరోలు పట్టణానికి చెందిన ఎలక్ట్రిషియన్ కూనపులి గంగి నాయుడు కుమారుడు గంగాధర్ గ్రూప్ 2 ఏఎస్ఓ పోస్టుకు ఎంపికయ్యారు. కిష్టం పల్లి గ్రామానికి చెందిన పోసిన భూపాల్ రెడ్డి కుమారుడు రాంప్రసాద్ రెడ్డి ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో ఎస్ఐ పోస్టుకు ఎంపికయ్యారు. కొమరోలు మండలం గోపాని పల్లి గ్రామానికి చెందిన ఏబీఎం పాఠశాల కరస్పాండెంట్ స్వర్గీయ గుర్రం ప్రభాకర్ కుమారుడు గుర్రం ప్రబోధ్ అగ్రికల్చర్ కమిషనరేట్ లో గ్రూప్ 2 పోస్టుకు ఎంపికయ్యారు. ఎర్ర పల్లె గ్రామానికి చెందిన చిన్నవుల పుల్లారెడ్డి కుమారుడు చిన్నారుల తిరుమలరెడ్డి ఎక్సైజ్ శాఖలో ఎస్సై పోస్టుకు ఎంపికయ్యారు. గ్రూప్ టు ఫలితాలలో విజయాలు సాధించి ప్రభుత్వ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల కుటుంబాలలో బుధవారం నుంచి ఆనందోత్సవాలు వెల్లి విరుస్తున్నాయి. గ్రూప్ 2 ప్రభుత్వ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు మండలంలోని అధికారులు, రాజకీయ నేతలు ,ప్రజాప్రతినిధులు, అభ్యర్థుల బంధుమిత్రులు అభినందనలు ,శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఆశీర్వదిస్తున్నారు. గ్రూప్ 2 ప్రభుత్వ పోస్టులకు కొమరోలు మండలం నుంచి గ్రూప్ 2 పోస్టులకు ఐదు మంది అభ్యర్థులు ఎంపీలు కావటం కొమరోలు మండలానికే గర్వకారణమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రూ. 6 వేల కోట్ల విద్యుత్ ప్రాజెక్టులను

# వేగంగా పూర్తి చేయాలి

## *సచివాలయంలో అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం*





**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 29:**

ట్రాన్స్కో ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 6 వేల కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ విద్యుత్ ప్రాజెక్టులను నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ట్రాన్స్కో ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమై పెండింగ్లో ఉన్న పాత ప్రాజెక్టులతో పాటు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వాటన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా అంశాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలో అత్యుత్తమ స్థాయి ట్రాన్స్మిషన్ నెట్వర్క్ను ఏర్పాటు చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.

**అమరావతి పనుల్లో సమన్వయం అవసరం**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో, విద్యుత్ శాఖ అధికారులు సీఆర్డీఏ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని మంత్రి సూచించారు. ప్రజలు, రైతులు, పారిశ్రామిక వర్గాలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో కీలక సబ్స్టేషన్ల నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చామని, రాబోయే రెండు నెలల్లో మరో ఆరు ప్రధాన ట్రాన్స్కో ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ట్రాన్స్కో జేఎండీ సూర్య సాయి ప్రవీణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సారూ.. మా వినతిని ఆలకించరూ!!

## ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ కు ట్రిబుల్ ఐటీ టీచింగ్ నాన్ టీచింగ్ సెక్యూరిటీ హౌస్ కీపింగ్ సిబ్బంది వినతి



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 29**

ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు అతి సమీపంలో కొనసాగుతున్న ఆ జియుకేటి ట్రిబుల్ ఐటీ ఒంగోలు క్యాంపస్ ను ఒంగోలు నుండి కనిగిరి పరిసరాల్లో తరలించడానికి అడ్డుకొని ఇక్కడే కొనసాగాల రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని ఆర్జీ యూకేటి ట్రిబుల్ ఐటీ టీచింగ్, నాన్ టీచింగ్, సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ సిబ్బంది పెద్ద ఎత్తున తరలివెళ్ళి సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి జిల్లా కేంద్రమైన ఒంగోలుకు వచ్చే సమీపంలో ఏళ్లూరు వద్ద ఉన్న ఆర్ జి ఏ యూ టి ట్రిబుల్ ఐటీ లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల విద్యకు.. అదేవిధంగా టీచింగ్, నాన్ టీచింగ్, సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ సిబ్బందికి అనేక ఇబ్బందులకు గురి చేసే ఏ నిర్ణయాన్ని స్థానిక శాసనసభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే బియ్యని విజయకుమార్ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి ట్రిబుల్ ఐటీ ని ఇక్కడే కొనసాగేలా ప్రయత్నం చేస్తానని, అదేవిధంగా కనిగిరి కి మరొక ట్రిబుల్ ఐటీ ని మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు.

# మూల మలుపులో మృత్యువు బావి

## హెచ్చరిక బోర్డు లేదు – రక్షణ గోడ లేదు

## నిర్లక్ష్యంగా పంచాయితీ అధికారులు





**కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 29**

ప్రమాదం ఉందని తెలిసినా పంచాయితీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మండలంలోని పేరారెడ్డిపల్లి గ్రామ పరిధిలోని మూల మలుపు వద్ద రోడ్డుకు అతి దగ్గరలో ఉన్న పెద్ద బావి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిందని గ్రామస్తులు తెలియచేసారు.మూల మలుపులో వాహనం అదుపు తప్పితే నేరుగా బావిలో పడే పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా రోడ్డుకు కేవలం కొద్ది అడుగుల దూరంలోనే బావి ఉండటంతో ద్విచక్ర వాహనదారులు,ఆటో ప్రయాణికులు తీవ్ర భయంతో ప్రయాణించాల్సి వస్తోందని,రాత్రి వేళల్లో వెలుతురు సదుపాయం లేకపోవడంతో ప్రమాదం మరింత పెరుగుతోందని తెలిపారు.ప్రమాదకర పరిస్థితి ఉన్నప్పటికీ పంచాయితీ అధికారులు ఇప్పటివరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం,బావి చుట్టూ రక్షణ గోడలు లేదా కంచె ఏర్పాటు చేయకపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెల్లడించారు.ఈ మార్గంలో రోజూ పాఠశాల విద్యార్థులు,రైతులు,వృద్ధులు సహా అనేక మంది ప్రయాణం చేస్తున్న నేపథ్యంలో ఎప్పుడైనా ఘోర ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏదైనా ఘోర ప్రమాదం జరగకముందే పంచాయితీ అధికారులు స్పందించి తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ప్రమాదకరం వాస్తవమే**

ఈ విషయంపై పంచాయితీ అభివృద్ధి అధికారి సుగంధర్ వివరణ కోరగా మూల మలుపు వద్ద బావి ప్రమాదకరంగా ఉన్న మాట వాస్తవమేనని అంగీకరించారు. వెంటనే స్థానిక సర్పంచ్ తో మాట్లాడి అవసరమైన రక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com